# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

గురువారం, 19 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి విశ్లేషణ

**ఢిల్లీ:** ఉమ్మడి ఏపీ విభజన తర్వాత పురోగతిలో తెలంగాణ కుందేలులా వేగంగా పరుగులు తీస్తోంటే.. ఆంధ్రప్రదేశ్ తాబేలులా మందగమనంతో సాగుతోందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి పేర్కొంది. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు హయాంలో 1991లో ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలను - 2వ పేజీలో




## కోవింద్ కమిటీ నివేదికకు కేంద్రం ఆమోదం

- ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే అమలు
- ఏకాభిప్రాయ చర్చల తర్వాత బిల్లు: మంత్రి వైష్ణవ్
- ఏకకాల ఎన్నికలను తప్పుబట్టిన విపక్షాలు
- రబీలో ఎరువుల రాయితీకి రూ.24,475 కోట్లు
- ముంబయిలో జాతీయ నైపుణ్య కేంద్రం
- చంద్రయాన్-4కు గ్రీన్ సిగ్నల్
- కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ సమ్మతి



# జమిలికి జై

**ఢిల్లీ:** జమిలి ఎన్నికల దిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించాలని సూచిస్తూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సమర్పించిన నివేదికకు ఆమోదముద్ర వేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ఏకగ్రీవంగా ఈ కీలక నిర్ణయం తీసుకొంది. ఏకాభిప్రాయ సాధన ద్వారా ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన కాలంలోనే ఈ నిర్ణయాన్ని అమలు చేయబోతున్నట్లు కేంద్ర సమాచార- ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. తొలిదశలో పార్లమెంటు-అసెంబ్లీ ఎన్నికలను, అవి పూర్తయిన వంద రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న కమిటీ సిఫార్సుల ప్రకారం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేయనుంది. ఈ విధానం అమల్లోకి వచ్చాక దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికలకూ ఒకే ఓటరు జాబితాను ఉపయోగిస్తారు.

### దేశవ్యాప్తంగా చర్చిస్తాం

"దేశవ్యాప్తంగా 1951 నుంచి 1967 వరకు అన్ని ఎన్నికలూ ఏకకాలంలో నడిచాయి. ఆ తర్వాత ఇందులో మార్పులు చోటుచేసుకున్నాయి. అసెంబ్లీలు, పార్లమెంటుకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం మేలని 1999లో లా కమిషన్ పేర్కొంది. 2015లో పార్లమెంటరీ కమిటీ కూడా అదే విషయాన్ని సిఫార్సు చేసింది. ఆ అంశానికి దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు లభించింది. కేంద్ర కేబినెట్ ఏకగ్రీవంగా నివేదికలోని సిఫార్సులను ఆమోదించింది" అని వైష్ణవ్ వెల్లడించారు. రాజకీయపార్టీల్లో అత్యధికం ఈ విధానానికి మద్దతు పలికినట్లు చెప్పారు. ఈ విధానం మన ప్రజాస్వామ్యాన్ని, కేంద్ర-రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. న్యాయప్రక్రియ అంతా పూర్తయితేనే కానీ ఈ విధానం ఎప్పటినుంచి అమల్లోకి వస్తుందో చెప్పలేమన్నారు. (2029 నుంచి లోక్‌సభ, శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో - మిగతా 2వ పేజీలో

### ప్రజాస్వామ్యం మరింత ఉజ్వలం

జాతీయ, రాష్ట్రస్థాయి ఎన్నికల్ని ఏకకాలంలో నిర్వహించాలనే ప్రతిపాదనను క్యాబినెట్ ఆమోదించడం ఓ ముఖ్యమైన ముందడుగు. భారత ప్రజాస్వామ్యాన్ని మరింత ఉజ్వలభరితంగా, భాగస్వామ్యయుతంగా తీర్చిదిద్దడానికి ఇదెంతో కీలకం. అనేక వర్గాలతో చర్చించి నివేదిక రూపొందించిన రాంనాథ్ కోవింద్‌కు అభినందనలు.

- ప్రధాని నరేంద్ర మోదీ

### ఆచరణాత్మకం కాదు: ఖర్గే

జమిలి ఎన్నికల ప్రతిపాదనను కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకించాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంది. పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ- ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమనీ, దీనిని వారు అంగీకరించబోరు అని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు వాస్తవ సమస్యల నుంచి దృష్టి మరల్చడానికి భాజపా ఇలాంటి వాటిని తెరపైకి తెస్తోందని ఆరోపించారు. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.

# 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్

- 28 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- వచ్చే నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గడువు
- నవంబర్ 17వ తేదీన సీబీటీ పద్ధతిలో రాత పరీక్ష



**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖలో పెద్ద ఎత్తున పోస్టుల భర్తీ చేపట్టింది. ఇటీవల ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేసిన ప్రభుత్వం.. బుధవారం 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్‌నర్స్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేసింది. తెలంగాణ మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సభ్య కార్యదర్శి గోపీకాంత్‌రెడ్డి దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రులు, సంస్థల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా అనుభవమున్న అభ్యర్థులు.. అనుభవ ధ్రువీకరణ పత్రాలు పొందాలని సూచించారు. ఈ పోస్టులకు పేస్కేల్ రూ.36,750-రూ.1,06,990 మధ్య ఉంటుందని తెలిపారు. స్టాఫ్‌నర్స్ పోస్టులను బహుళ ఐచ్ఛిక ఎంపిక విధానంలో రాతపరీక్ష ఆధారంగా భర్తీ చేస్తారు. పరీక్షలో మార్కులకు గరిష్ఠంగా 80 పాయింట్లు ఉంటాయి. ఇప్పటికే వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసిన/చేస్తున్న వారికి గరిష్ఠంగా 20 పాయింట్ల వరకు అదనంగా ఇస్తారు. గిరిజన ప్రాంతాల్లో సేవలు అందించిన వారికి ప్రతి 6 నెలలకు 2.5 - మిగతా 2వ పేజీలో

# 'గాంధీ'లో మరణాలపై రగడ..

- పసిబిడ్డల ప్రాణాలు పోతుంటే సీఎం ఏం చేస్తున్నారంటూ కేటీఆర్ ట్వీట్
- ప్రభుత్వ దవాఖాన్లపై కుట్రలు వద్దంటూ మంత్రి దామోదర రాజనర్సింహ ఫైర్



**హైదరాబాద్, సెప్టెంబరు 18:** గాంధీ ఆస్పత్రిలో పసిపిల్లలు, బాలింతల మరణంపై అధికార, ప్రతిపక్షాల మధ్య బుధవారం మాటల యుద్ధం మొదలైంది. ప్రభుత్వాన్ని నిలదీస్తూ, ముఖ్యమంత్రిపై తీవ్ర విమర్శలు చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్‌కు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఎక్స్‌లో ఘాటుగా బదులిచ్చారు. ఈ ఏడాదిలో 48 మంది పసిబిడ్డలు, 14 మంది బాలింత తల్లులు మరణించారని ఎంతో మందికి ప్రాణం పోసిన గాంధీ ఆస్పత్రిలో ఇంత విషాదమా? ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? వ్యవస్థలు పనిచేస్తున్నాయా? పసిబిడ్డల ప్రాణాలకు విలువ లేదా? అని కేటీఆర్ 'ఎక్స్'లో ప్రశ్నించారు. ఒక్క గాంధీలోనే ఇన్ని మరణాలుంటే.. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితేంటని, సీఎం ఏం చేస్తున్నారని నిలదీశారు. పాలన గాలికి వదిలేసి విగ్రహ రాజకీయాలు చేస్తున్న సీఎంకు ఎవరైనా బాధ్యతను గుర్తు చేయాలని కోరారు. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్రంగా స్పందించారు. గాంధీ ఆస్పత్రిపై బురద జల్లి రోగులు రాకుండా చేసి కార్పొరేట్ ఆస్పత్రులకు లబ్ధి చేకూర్చాలని కేటీఆర్ కుట్ర పన్నుతున్నారని ఆరోపిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గాంధీ వంటి టెర్షియరీ కేర్ ఆస్పత్రులకు అత్యంత విషమ పరిస్థితుల్లో ఉన్న రోగులే వస్తారని, వారిని కాపాడేందుకు చివరి నిమిషం వరకు వైద్యులు ప్రయత్నిస్తారని వివరించారు. పరిస్థితి విషమంగా ఉండడం వల్ల కొందరు రోగులు ప్రాణాలు కోల్పోతారని తెలిపారు. దేశంలోని ఏ టెర్షియరీ కేర్ ఆస్పత్రిలోనైనా ఇలాంటి ఘటనలు ఉంటాయన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఇలా జరిగిందంటూ కేటీఆర్ మరణాల సంఖ్యను భూతద్దంలో చూపిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గాంధీ ఆస్పత్రిలో చోటుచేసుకున్న మరణాల వివరాలను విడుదల చేశారు. కాగా, సినీనటుడు నాగార్జునను సీఎం రేవంత్‌రెడ్డి రూ.400కోట్లు డిమాండ్ చేశారని బాల్క సుమన్ ఆరోపించారు. ఆ మొత్తం ఇవ్వనందుకే ఎన్‌కన్వెన్షన్ కూల్చేశారని విమర్శించారు.

## బీసీల సమస్యలపై పోరాటం

### 10లోగా బీసీ డిక్లరేషన్ అమలవకుంటే ఉద్యమిస్తాం: కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబరు 18:** రాష్ట్రంలో బీసీల సమస్యలను - మిగతా 2వ పేజీలో

## చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు

# ప్రభుత్వం సంపూర్ణ సహకారం

- చిన్న, మధ్యతరహా పరిశ్రమలతోనే ఉపాధి
- ఉద్యోగ అవకాశాలూ మెరుగుపడతాయి
- రైతు కుటుంబాల్లో అందరూ
- వ్యవసాయంపై ఆధారపడొద్దు
- కొందరు ఇతర రంగాల్లోనూ రాణించాలి
- ఎంఎస్ఎంఈ పాలసీ ఆవిష్కరణ
- కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి





**హైదరాబాద్:** "రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈలు) బలపడాలి. అప్పుడే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి మా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో బుధవారం పరిశ్రమల శాఖ రూపొందించిన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. వాటి పనితీరును పర్యవేక్షించడం, వేగవంతం చేయడంలో భాగంగా ప్రపంచ బ్యాంక్ సహకారంతో రాష్ట్రంలో రూ.117 కోట్లతో అమలు చేయనున్న రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్) కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రస్తుతం రూ.3 లక్షల కోట్లు ఉన్న రాష్ట్ర బడ్జెట్.. భట్టి విక్రమార్క ఆర్థిక మంత్రిగా ఉన్న కాలంలోనే.. 2028 లోగా రూ.7 లక్షల కోట్లకు చేరుతుందని బలంగా నమ్ముతున్నానన్నారు. అందులో ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం ఉంటుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలంటే మీరందరూ పెట్టుబడులతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**విద్యకు, నైపుణ్యానికి మధ్య అంతరం:** "ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక - మిగతా 2వ పేజీలో

మా ప్రభుత్వం 63 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. రూ.లక్ష కోట్లను జీరో వడ్డీతో రుణంగా ఇప్పించాలని సంకల్పించాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. ఎస్సీలు, ఎస్టీలు, మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహిస్తాం. అవసరమైన ఆర్థిక సాయాన్ని అందిస్తాం. - సీఎం రేవంత్‌రెడ్డి

# భారాసకు రూ.లక్ష జరిమానా

### నల్గొండలోని పార్టీ కార్యాలయం కూల్చివేతకు ఇచ్చిన నోటీసుల్లో జోక్యానికి హైకోర్టు నిరాకరణ



**హైదరాబాద్:** నల్గొండలో భారాస పార్టీ భవనం క్రమబద్ధీకరణ వివాదం విషయంలో రెండోసారి పిటిషన్ దాఖలు చేసినందుకు హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ భవనం క్రమబద్ధీకరణకు నిరాకరించడంతోపాటు 15 రోజుల్లో అక్రమ నిర్మాణాలను తొలగించాలని జులై 20న నల్గొండ మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన నోటీసును సవాల్ చేస్తూ భారాస మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి.వినోద్‌కుమార్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. క్రమబద్ధీకరణ దరఖాస్తును - మిగతా 2వ పేజీలో

# పరిశ్రమలకు విద్యుత్ చార్జీల 'హైటెన్షన్'!

- హెచ్‌టీ కేటగిరీలో పెరగనున్న విద్యుత్ చార్జీలు, ఫిక్స్‌డ్ చార్జీలు
- 11 కేవీ కనెక్షన్ల చార్జీలకు సమానంగా 33/ 132/అపై కనెక్షన్ల చార్జీల పెంపు

2లో

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 19 సెప్టెంబర్, 2024

# 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకునోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

పాయింట్ల చొప్పున, గిరిజనేతర ప్రాంతాల్లో అయితే 2 పాయింట్ల చొప్పున కేటాయిస్తారు. కాంట్రాక్టు/ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా అనుభవమున్న వారు ధ్రువీకరణ పత్రాన్ని పొందిన తర్వాత ఆ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి. కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్‌లో ఏ సేవలు అందించి ఉంటే.. ఆ కేటగిరీ పోస్టులకు మాత్రమే పాయింట్లు వర్తింపజేస్తారు. మరిన్ని వివరాలకు తమ వెబ్‌సైట్ ( https://mhsrb.telangana.gov.in) ను సందర్శించాలని ఆయన కోరారు.

**జోన్లవారీగా స్థానికులకు 95% రిజర్వేషన్**

స్టాఫ్‌నర్స్ పోస్టులను జోన్లవారీగా భర్తీ చేయనున్నారు. ఆయా జోన్ల అభ్యర్థులకు 95 శాతం పోస్టులను కేటాయిస్తారు. మిగతావి ఓపెన్ కేటగిరీ కింద భర్తీ చేస్తారు. జోన్-1లో ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు.. జోన్-2లో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల.. జోన్-3లో కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి.. జోన్-4లో కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, హనుమకొండ, వరంగల్.. జోన్-5లో సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి, జనగాం.. జోన్-6లో మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్.. జోన్-7లో పాలమూరు, నారాయణపేట, జోగుళాంబ-గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలు ఉన్నాయి.

**నోటిఫికేషన్‌లోని ముఖ్యాంశాలివీ..**

* అభ్యర్థులు నోటిఫికేషన్ తేదీ నాటికి బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎం పూర్తి చేసి ఉండాలి. దరఖాస్తు తేదీ నాటికి తెలంగాణ స్టేట్ నర్సింగ్ కౌన్సిల్‌లో నమోదు చేసుకోవాలి.
* ఎవరైనా అభ్యర్థి ఈ అర్హతలకు సమానమైన ఇతర అర్హతలను కలిగి ఉంటే.. ఆ విషయాన్ని బోర్డు ఏర్పాటు చేసిన 'నిపుణుల కమిటీ'కి రిఫర్ చేస్తారు. ఆ కమిటీ నివేదిక ఆధారంగా బోర్డు నిర్ణయం తీసుకుంటుంది.
* దరఖాస్తుదారులకు కనీసం 18 ఏళ్లు, గరిష్టంగా 46 ఏళ్ల వయో పరిమితి ఉంటుంది. వయసును 2024 జూలై 1 ఆధారంగా లెక్కిస్తారు. వివిధ వర్గాల కు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన వయోపరిమితి సడలింపులు వర్తిస్తాయి.
* ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుల్లో మార్పులు చేయడానికి వచ్చే నెల 16వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఎడిట్‌కు అవకాశం కల్పించారు.
* నవంబర్ 17వ తేదీన సీబీటీ పద్ధతిలో రాత పరీక్ష ఉంటుంది.
* హైదరాబాద్, నల్లగొండ, కోదాడ, ఖమ్మం, కొత్తగూడెం, సత్తుపల్లి, కరీంనగర్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, నర్సంపేటల్లో పరీక్షా కేంద్రాలు ఉంటాయి. అభ్యర్థులు తమ ప్రాధాన్యం ప్రకారం సెంటర్లను ఎంపిక చేసుకోవాలి.

# విభజన తర్వాత.. ప్రగతి పరుగు

మొదటి పేజీ తరువాయి

దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే ఎక్కువగా దక్షిణాది రాష్ట్రాలు అందిపుచ్చుకున్నట్లు తెలిపింది. 'రిలేటివ్ ఎకనామిక్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్: 1960-61 టు 2023-24' పేరుతో కౌన్సిల్ సభ్యులు సంజీవ్‌సన్యాల్, ఆకాంక్ష అరోడాలు రూపొందించిన వర్కింగ్ పేపర్ ఈ విషయాన్ని వెల్లడించింది. నివేదికలోని వివరాలివీ..

**స్థూల ఉత్పత్తిలో ఏపీ వాటా 4.7%, తెలంగాణ వాటా 4.9%**


* జాతీయ స్థూల ఉత్పత్తిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వాటా 1960-61లో 7.7% ఉండగా, 2023-24 నాటికి 9.7 శాతానికి చేరింది. 2010-11లో ఆంధ్రప్రదేశ్ వాటా 4.6%, తెలంగాణ వాటా 3.8% ఉండగా, 2023-24 నాటికి ఏపీ వాటా 4.7%, తెలంగాణ వాటా 4.9 శాతానికి చేరాయి.
* రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తలసరి ఆదాయ వృద్ధిలో భిన్నమైన మార్పు కనిపించింది. జాతీయసగటుతో పోలిస్తే 2023-24లో తెలంగాణ తలసరి ఆదాయం 193.6% అధికంగా ఉండగా, ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం 131.6% అధికంగా ఉంది.
* 1990-91లో దక్షిణాది రాష్ట్రాలన్నింటి తలసరి ఆదాయం జాతీయ సగటు (100%) కంటే తక్కువగా ఉండేది. ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన దశాబ్దకాలంలోనే ఇక్కడి ప్రతి రాష్ట్రం తలసరి ఆదాయం 100% దాటిపోయింది. ఆ తర్వాత నిరంతరం పెరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణలో సగటు వ్యక్తి తలసరి ఆదాయం జాతీయసగటు కంటే 93.6% అధికంగా ఉంది. కర్ణాటక తలసరి ఆదాయం 81% అధికంగా ఉంది. అధిక తలసరి ఆదాయం ఉన్న పెద్ద రాష్ట్రాల్లో దిల్లీ తర్వాతి స్థానాలను తెలంగాణ, కర్ణాటక ఆక్రమించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ కలిసి దేశ జీడీపీలో 30% మొత్తాన్ని సాధిస్తున్నాయి.
* ఈ నివేదిక ప్రకారం తలసరి ఆదాయంలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ (జాతీయ సగటుతో పోలిస్తే 193.6%), కర్ణాటక (181%), తమిళనాడు (171%), కేరళ (152.5%), ఆంధ్రప్రదేశ్ (131.6%) వరుస స్థానాలను ఆక్రమించాయి. ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత కర్ణాటక, తెలంగాణలు ఆర్థిక శక్తి కేంద్రాలు (ఎకనమిక్ పవర్‌హౌస్)గా మారాయి.

# ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తిచేస్తాం!

## 4 లక్షల ఎకరాలకు నీరందిస్తాం: మంత్రి కోమటిరెడ్డి

**మిర్యాలగూడ:** రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి కోసం ఎన్ని నిధులైనా కేటాయిస్తామని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. 43 కిలోమీటర్ల పొడవైన ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పనులను పూర్తి చేసి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారిపై మిర్యాలగూడ పట్టణంలోని నాలుగు కూడళ్లలో రూ.150 కోట్లతో నిర్మించ తలపెట్టిన వీయూసీ(వెహికిల్ అండర్ పాస్)ల పనులను ఆయన బుధవారం సాయంత్రం నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జయవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు.

# కుమారీ ఆంటీ రూ.50 వేల విరాళం



**హైదరాబాద్, సెప్టెంబరు 18:** రోడ్డు పక్కన చిన్న షెడ్డు లో హెూటల్ నడుపుతూ పేరు తెచ్చుకుని సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన కుమారి అలియాస్ కుమారీ ఆంటీ తన పెద్దమనసును చాటుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వరద బాధితుల సహాయార్థం రూ.లక్ష విరాళం ప్రకటించారు. బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసిన కుమారి కుటుంబం రూ.50వేల చెక్కును అందించింది. సీఎం రేవంత్ ఆమెను అభినందించి, శాలువాతో సన్మానించారు. కుమారి హైదరాబాద్‌లోని రాయదుర్గం ఐటీ హబ్ ప్రాంతంలో నడుపుతున్నారు. ఆమె కుటుంబానికి ఆ హెూటలే జీవనాధారం.

# ప్రభుత్వం సంపూర్ణ సహకారం

మొదటి పేజీ తరువాయి

అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. దీనిపై పారిశ్రామికవేత్తలతో చర్చించినప్పుడు ఉద్యోగాలకు తగిన నైపుణ్యం ఉన్నవాళ్లు దొరకడంలేదని చెప్పారు. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇన్‌స్టిట్యూట్‌తో ఒప్పందం కుదుర్చుకొని.. రూ.2,400 కోట్లతో ఆధునికీకరిస్తున్నాం. ఇందులో ప్రభుత్వ నిధులు రూ.300 కోట్లే. రూ.2,100 కోట్లను టాటా సంస్థ సామాజిక బాధ్యతగా సమకూర్చింది. డిగ్రీ స్థాయి యువతకు కూడా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఇక్కడ శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం లభించే విధంగా.. పారిశ్రామికవేత్తలనే అందులో భాగస్వాములను చేశాం. రాష్ట్రంలోని ఐటీ, ఫార్మా ఇతర పారిశ్రామికవేత్తలతో త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నాం. యూనివర్సిటీ నిర్వహణకు అవసరమైన కార్పస్ ఫండ్ సుమారు రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకూ పారిశ్రామికవేత్తల నుంచి సమీకరించనున్నాం.

**రైతుల ఆలోచనల్లో మార్పు రావాలి:** రూ.2 లక్షల వరకూ రైతు రుణమాఫీ చేశాం. ఉచిత విద్యుత్, రాయితీలో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు ఇచ్చాం.



అయినా వ్యవసాయంలో రైతు నిలదొక్కుకోలేక.. ఈరోజుకు కూడా ఆత్మహత్య చేసుకునే పరిస్థితులున్నాయి. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన నేను దీన్ని నిశితంగా గమనించి మీ ముందు ఒక మాట ఉంచుతున్నా. ఉదాహరణకు కుటుంబంలో 10 మంది ఉంటే.. అందులో 8 మంది వారికి ఉన్న ఐదెకరాల భూమిని సాగు చేసుకుంటూ.. వ్యవసాయం మీదనే ఆధారపడడం వల్ల.. ఆ పంట ఆదాయం ఆ కుటుంబానికి సరిపోవడం లేదు. అందుకే తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు. అగ్రికల్చర్ అనేది మన కల్చర్. అయితే వ్యవసాయంలో మన కుటుంబమంతా కూరుకుపోతే.. మనం అప్పుల్లోనే ఉంటాం. కుటుంబంలో ఇద్దరో.. ముగ్గురో వ్యవసాయం చేస్తే.. మిగతా వాళ్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రాణించాలి... వ్యాపారాల్లో ఎదగాలి. అప్పుడే మన కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయి.

**మా ప్రభుత్వం గడీల మధ్య లేదు:** అమెరికా, దక్షిణ కొరియాల్లో ఇటీవల నేను జరిపిన పర్యటనల్లో తెలంగాణలో పెట్టుబడులుల పెట్టాలని వారిని ఆహ్వానించాను. అందులో భాగంగానే ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. మూసీని 'మ్యాన్ మేడ్ వండర్'గా తీర్చిదిద్దబోతున్నాం. మీరందరూ కూడా తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. మీకు అవసరమైన అన్ని సహకారాలను మా ప్రభుత్వం అందిస్తుంది. మా ప్రభుత్వం గడీల మధ్య లేదు. మా ప్రభుత్వంలో తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**ఎంఎస్ఎంఈల బకాయిల విడుదల: భట్టి**

గత ప్రభుత్వాలు అట్టహాసంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సబ్సిడీ ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, రాబోయే రోజుల్లో వారిని ప్రోత్సహించేందుకు పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.2000 కోట్ల నిధులను దశలవారీగా తమ ప్రభుత్వం విడుదల చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. "ఎంఎస్ఎంఈల కొత్త పాలసీలో సామాజిక న్యాయం కనిపిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. ఇది రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై ఆధారపడిన వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది.

# జమిలికి జై

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు జరపడానికిబీ ఒకవేళ ఎవరికీ స్పష్టమైన ఆధిక్యం రాకపోతే ఐక్యత ప్రభుత్వ ఏర్పాటుకు లా కమిషన్ సిఫార్సు చేస్తుందని సంబంధిత వర్గాల సమాచారం)

**ఎన్నికలకు ముందే చెప్పాం**

జమిలి ఎన్నికల గురించి 2024 ఎన్నికలకు ముందే కేంద్ర ప్రభుత్వం మాట్లాడిందని వైష్ణవ్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2047కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టేందుకు ఏం అవసరమో కేంద్రం అది చేస్తుందన్నారు. ఆ దిశలో తీసుకున్న పెద్ద నిర్ణయాల్లో ఇది ఒకటి అని అభివర్ణించారు. సర్వసమ్మతి సాధించిన తర్వాత దీనికి అవసరమైన చట్టాలు తీసుకొస్తామన్నారు. సంప్రదింపుల ప్రక్రియను ప్రభుత్వం గౌరవిస్తుందని చెప్పారు. ఉన్నతస్థాయి కమిటీ సంప్రదింపుల ప్రక్రియ చేపట్టినప్పుడు దేశంలో 80% మంది ఈ విధానానికి సానుకూలత వ్యక్తంచేసినట్లు చెప్పారు. అప్పట్లో వ్యతిరేకించిన పార్టీలు తమ వైఖరిని మార్చుకునేలా వాటిపై ఇప్పుడు ఒత్తిడి వచ్చే అవకాశం ఉందన్నారు.

**చంద్రుడిపై నుంచి మట్టి, శిలలు**

వీనస్ ఆర్బిటర్ మిషన్, గగన్‌యాన్, చంద్రయాన్-4



మిషన్ల విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదించిందని వైష్ణవ్ తెలిపారు. రూ.2,104 కోట్లతో చేపట్టే చంద్రయాన్-4 ద్వారా 2040 నాటికి చంద్రునిపైకి మన వ్యోమగాములను పంపించి అక్కడి మట్టిని, శిలలను భూమిపైకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. భూమి దిగువ కక్ష్యలో 30 టన్నుల పేలోడ్‌లను ఉంచేలా 'తదుపరి తరం లాంఛ్ వెహికల్' (ఎన్‌జీఎల్‌వీ) వినియోగానికి రూ.8,240 కోట్లు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. వీనస్ ఆర్బిటర్ మిషన్ ద్వారా శుక్ర గ్రహాన్ని అధ్యయనం చేయనున్నారు. దీని కోసం కేబినెట్ రూ.1,236 కోట్లు కేటాయించింది.

**సంప్రదింపులు ముగిశాక బిల్లు**

**జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయ సాధన కోసం కేంద్రం దేశవ్యాప్త చర్చల ప్రక్రియను మొదలుపెట్టనుంది. ఈ విధాన నిర్ణయాన్ని అమల్లోకి తీసుకురావడానికి అవసరమైన కసరత్తును పూర్తిచేయడానికి ఒక బృందాన్ని నియమించనుంది. సంప్రదింపులు ముగిశాక పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడతాం. - కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్**

**రైతన్నకు మద్దతు:** గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ.79,156 కోట్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. రైతుల ఆదాయాన్ని పెంచడం సహా, పప్పులు, నూనెగింజల సాగును పెంచేందుకు రూ.35,000 కోట్లతో రూపొందించిన పీఎం-ఆశా పథకానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ ఏడాది రబీ సీజన్‌కు ఫాస్ఫేట్, పొటాషియం ఎరువులపై రూ.24,474 కోట్ల రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. బయోటెక్నాలజీ రంగంలో పరిశోధన-అభివృద్ధి పనులకు ఉద్దేశించిన బయో-రైడ్ పథకానికి 15వ ఆర్థిక సంఘం కాలంలో రూ.9,197 కోట్లు కేటాయించింది. ఐఐటీలు, ఐఐఎంల తరహాలో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఏవీజీసీ-ఎక్స్ఆర్) రంగంలో జాతీయ నైపుణ్య కేంద్రాన్ని ముంబయిలో ఏర్పాటు చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫిక్కీ, సీఐఐ ఈ విషయంలో ప్రభుత్వంలో భాగస్వామ్యం పంచుకుంటాయి.

# పరిశ్రమలకు విద్యుత్ చార్జీల 'హైటెన్షన్'!

**హైదరాబాద్:** రాష్ట్రంలో హైటెన్షన్ (హెచ్‌టీ) కేటగిరీ వినియోగదారులకు విద్యుత్ బిల్లులు షాక్ కొట్టనున్నాయి. విద్యుత్ చార్జీలతోపాటు ఫిక్స్‌డ్ చార్జీలు కూడా పెరగబోతున్నాయి. లోటెన్షన్ (ఎల్టీ) కేటగిరీలో కూడా నెలకు 300 యూనిట్లకుపైగా వినియోగించేవారికీ ఫిక్స్‌డ్ చార్జీ (డిమాండ్ చార్జీ)లు వాతపెట్టబోతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో రాష్ట్రంలో రూ.1,200 కోట్ల మేర విద్యుత్ చార్జీల పెంపునకు అనుమతి కోరుతూ.. దక్షిణ/ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (టీజీఎస్పీడీసీఎల్/ టీజీఎన్పిడీసీఎల్) బుధవారంరాత్రి రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) అనుమతి కోరాయి. ఈ మేరకు వార్షిక ఆదాయ అవసరాల నివేదిక, కొత్త టారిఫ్ ప్రతిపాదనలను సమర్పించాయి. హెచ్‌టీ కేటగిరీకి చార్జీల పెంపుతో రూ.700 కోట్లు, ఫిక్స్‌డ్ చార్జీల పెంపుతో రూ.100 కోట్లు కలిపి రూ.800 కోట్లు భారం పడనుంది. మరో రూ.400 కోట్లను ఎల్టీ వినియోగదారులకు ఫిక్స్‌డ్ చార్జీల పెంపు ద్వారా రాబట్టుకుంటామని డిస్కంలు ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. దీనిపై ఈఆర్సీ త్వరలో బహిరంగ విచారణ, ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి కొత్త టారిఫ్ ఉత్తర్వులను జారీ చేస్తుంది. నవంబర్ 1 నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

**హెచ్‌టీలో ఏకరూప చార్జీలతో..**

ప్రస్తుతం హైటెన్షన్ (హెచ్‌టీ) కేటగిరీలో 11 కేవీ, 33 కేవీ, 132 కేవీ/ఆపై సామర్థ్యం పేరిట మూడు ఉప కేటగిరీల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మూడింటికి వేర్వేరు చార్జీలను విధిస్తున్నారు. ఇందులో 132 కేవీ చార్జీలు తక్కువగా, 33 కేవీ చార్జీలు కొంత తక్కువగా ఉండగా.. వీటికంటే 11 కేవీ చార్జీలు ఎక్కువగా ఇకపై అన్నింటికీ 11 కేవీతో సమానంగా.. ఎక్కువ చార్జీలను వసూలు చేయనున్నారు. అంటే 33కేవీ చార్జీలు ఒక్కో యూనిట్‌పై 50పైసల చొప్పున, 132కేవీ/ఆపై కనెక్షన్ల చార్జీలు రూపాయి చొప్పున పెరగనున్నాయి. హెచ్‌టీ కేటగిరీలోకి సాధారణ పరిశ్రమలు, లైట్స్ అండ్ ఫ్యాన్స్, కోళ్ల ఫారాలు, సీజనల్ పరిశ్రమలు, ఫెర్రో అల్లాయ్ యూనిట్లు, ఇతరులు, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, తాత్కాలిక సరఫరా వంటి వినియోగదారులు వస్తారు.



**ఎల్టీ కేటగిరీలో 300 యూనిట్లు దాటితే వాతే**

ఎల్‌టీ కేటగిరీలోని గృహ కనెక్షన్లకు లోడ్ సామర్థ్యం (కాంట్రాక్టెడ్ లోడ్) ఆధారంగా ప్రతి కిలోవాట్ (కేడబ్ల్యూ)కు రూ.10 చొప్పున ప్రస్తుతం ఫిక్స్‌డ్ చార్జీలను విధిస్తున్నారు. ఇకపై నెలలో విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించితే వారి ఫిక్స్‌డ్ చార్జీలను కిలోవాట్‌కు రూ.10కి బదులు రూ.50 చొప్పున వసూలు చేస్తారు. ఉదాహరణకు ప్రస్తుతం నెలకు 300 యూనిట్లకుపైగా వినియోగించే గృహ వినియోగదారులకు ఫిక్స్‌డ్ చార్జీల కింద రూ.30 విధిస్తుంటే.. కొత్త ప్రతిపాదనలు అమల్లోకి వస్తే రూ.150 విధిస్తారు. ' ఇక ఎల్టీ కేటగిరీలోని ఇతర వినియోగదారులకు సంబంధించిన ఫిక్స్‌డ్ చార్జీల పెంపునకు కూడా డిస్కంలు ప్రతిపాదనలు చేసినట్టు తెలిసింది. లోటెన్షన్ కేటగిరీలోకి గృహాలు, గృహేతర/ చిన్న వాణిజ్య, పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత కార్యకలాపాలు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా పథకాలు, సాధారణ వినియోగదారులు వస్తారు. వీటికి విద్యుత్ చార్జీలను యథాతథంగా కొనసాగించాలని డిస్కంలు ప్రతిపాదించాయి.

**ఆదాయ లోటు రూ.13,022 కోట్లు..**

రాష్ట్ర డిస్కంలు 2024%-%25లో రూ.13,022 కోట్ల ఆదాయ లోటును ఎదుర్కోవాల్సి ఉంటుందని అంచనా వేశాయి. ఇందులో ఎస్పీడీసీఎల్ వాటా రూ.8,093 కోట్లు కాగా ఎన్పిడీసీఎల్ వాటా రూ.4,929 కోట్లు. విద్యుత్ చార్జీల పెంపుతో రూ.1,200 కోట్ల అదనపు ఆదాయాన్ని సమకూర్చుకుంటామని.. మిగతా రూ.11,822 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందజేస్తుందని డిస్కంలు ఈఆర్సీకి ఇచ్చిన ప్రతిపాదనల్లో పేర్కొన్నాయి.

# దేశ అభివృద్ధి కోసమే జమిలి ఎన్నికలు: బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్:** దేశ అభివృద్ధి కోసమే జమిలి ఎన్నికలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ బుధవారం( సెప్టెంబర్18) ఆమోదం తెలిపిన సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.'జమిలితో సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి. దేశంలో నిత్యం ఏదో ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో దేశ అభివృద్ధికి కొంత ఆటంకం ఏర్పడుతోంది. దేశ అభ్యున్నతి కోసం తీసుకున్న నిర్ణయాలు కొంత మందికి నచ్చవు.జమిలి ఎన్నికలు అమల్లోకి రావడానికి కొంత సమయం పడుతుంది.పార్లమెంట్‌లో జమిలి బిల్లు ప్రవేశ పెడతారు. అప్పుడు అందరికీ మాట్లాడే అవకాశం వస్తుంది.ప్రతిపక్షాలకు ఏదైనా అభ్యంతరం ఉంటే పార్లమెంట్‌లో జరిగే చర్చలో చెప్పొచ్చు'అని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

# భారాసకు రూ.లక్ష జరిమానా

మొదటి పేజీ తరువాయి

తిరస్కరిస్తూ కమిషనర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అందులో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తూ చట్టప్రకారం ప్రత్యామ్నాయాలను చూసుకోవచ్చని హైకోర్టు అప్పుడు సలహా ఇచ్చిందన్నారు. కమిషనర్ ఉత్తర్వులను సవాల్ చేయడానికి ప్రత్యామ్నాయం లేదని, అందువల్ల మళ్లీ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. భవనం క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి హైకోర్టు గతంలోనే నిరాకరించిందని, అదే అభ్యర్థనపై తిరిగి మరో పిటిషన్ ఎలా వేస్తారని పిటిషనర్‌ను నిలదీశారు. మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన కూల్చివేత ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను కొట్టివేశారు. ఒకే అభ్యర్థనపై రెండోసారి పిటిషన్ దాఖలు చేసి కోర్టు సమయాన్ని వృథా చేసినందుకు జరిమానా కింద నల్గొండ జిల్లా న్యాయసేవాధికార సంస్థకు 4 వారాల్లో రూ.లక్ష చెల్లించాలని ఆదేశించారు.

# ఎంఎస్ఎంఈల అభివృద్ధిని కాంగ్రెస్ తనఖాతాలో వేసుకుంటోంది: హరీశ్

**హైదరాబాద్, సెప్టెంబరు 18:** బీఆర్ఎస్ పాలనలో ఎంఎసఎంఈల అభివృద్ధి, కేసీఆర్ సాధించిన విజయాలను కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖాతాల్లో వేసుకుంటూ గొప్పలు చెప్పుకుంటోందని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారు. బీఆర్ఎస్ పాలనలో ఎంఎసఎంఈలు ఎంతో అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. చాలా రాష్ట్రాల్లో ఎంఎసఎంఈలు మూతబడినా.. తెలంగాణలో అనుసరించిన ఐపాస్ విధానం ఈ రంగాన్ని దృఢంగా నిలిపిందని అన్నారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు 30శాతం ఉద్యోగావకాశాలు లభించాయని, ఎంఎసఎంఈ రంగంలో స్థిరమైనవృద్ధి నమోదుచేసి.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని తమ ఘనతగా చెప్పుకొంటోందని విమర్శించారు.

# బీసీల సమస్యలపై పోరాటం

మొదటి పేజీ తరువాయి

పరిష్కరించే వరకూ పోరాడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. గత ఏడాది నవంబరు 10న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని, సమగ్ర కులగణన చేపట్టాలని, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వీటిని వచ్చే నవంబరు 10లోపు నెరవేర్చకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు.

# తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

జమ్మికుంట సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు, వార్డ్ ప్రజలకు తడి, పొడి చెత్తపై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, వార్డ్ కౌన్సిలర్ రావికంటి రాజు లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డులలోని ప్రజలు, సంఘ సభ్యులు చెత్తను వేరుచేయాలని తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని మున్సిపాలిటీ పరిధిలో 17 చెత్త సేకరణ వాహనాలు వార్డులలో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఇంటి పన్ను వసూళ్ళలో జమ్మికుంట 5వ ర్యాంక్ సాధించిందని, రానున్న రోజుల్లో చెత్త సేకరణలో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ మంచి ర్యాంక్ సాధించాలని సంఘ సభ్యులను, వార్డ్ ప్రజలను కోరారు. కూరగాయలు, కిరాణ సామాన్లు కొనేందుకు వెళ్ళేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు కాకుండా జ్యూట్ బాగ్స్ ఉపయోగించాలని నీరు నిల్వ ఉన్న చోట ఎప్పటికప్పుడు నీరును పారబోయలని లేనియెడల




దోమలు వ్యాప్తి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సీఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు అబేధభాను, మల్లీశ్వరి, రజితలతో పలువురు సంఘ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మేకల హనుమంత్ రెడ్డి తల్లి మేకల అలివెలమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో బుధవారం రోజున ఎస్ వి ఎం గ్రాండ్ ఉప్పల్ లో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరుల దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## టీ. పి. సీ. సీ. అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన సోమ లక్ష్మి



వరంగల్ ( వాయిస్ టుడే) తెలంగాణ పీసీసీ అధ్యక్షులు పదవి భాద్యతలు స్వీకరించి మొట్ట మొదటి సరిగా వరంగల్ నగరానికి విచ్చేసిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి పుష్పగుచ్చమ్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమం లో మాజీ ఎం. ఎల్. సీ. కొండా మురళీధర్ రావు తో పాటు రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ తూర్పు సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ నితిన్, విష్ణు,రాజశేఖర్, కాంగ్రెస్ వరంగల్ తూర్పు నాయకులు పాల్గొనడం జరిగిందని సోమ లక్ష్మి ఈ సందర్భంగా తెలియజేశారు.

## విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచి.. ఉన్నత స్థాయికి ఎదగాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే విద్యార్థినులకు సూచించారు. బుధవారం నాడు ఆయన చౌటుప్పల్ మండలం తూప్రానుపేట తెలంగాణ బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని సందర్శించారు. సిబ్బంది, విద్యార్థినుల హాజరు రిజిస్టర్లను, తరగతి గదులను పరిశీలించారు. దాదాపు గంటసేపు ఫిజిక్స్ సైన్స్, సోషల్ సబ్జెక్టుల పై విద్యార్థినులను ప్రశ్నలు అడిగి వారు ఇచ్చిన జవాబులపై అభినందించారు. ఈ సందర్భంగా వచ్చే పరీక్షలలో పదికి పది ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. అనంతరం ఆయన విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వసతి గృహంలో వారికి అదుపుతున్న వసతుల పట్ల అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వసతులు కల్పించాలని, పరిశుభ్రత, పారిశుధ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ప్రిన్సిపల్ కవితకు సూచించారు.వీరి వెంట వైస్ ప్రిన్సిపల్ సునీల, ఫిజిక్స్ సబ్జెక్టు టీచర్ విద్యావతి, బయోసైన్స్ టీచర్ మాధవి, సిబ్బంది ఉన్నారు.

## జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని సమీక్షించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– బుధవారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధ్యక్షతన జరిగిన జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్లు రవి కిరణ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, సంబంధిత కమిటీ అధికార, అనధికార మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిని సర్వే చేయాలని, పక్కాగా పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నిల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ప్రతి ఇంటిని సర్వే చేయాలని, పక్కాగా పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నిల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు ఆయన జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్షాలోమ్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు అయిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిటర్నింగ్ ఆఫీసర్లు అయిన తహశీలుదార్లతో ఇంటింటి సర్వే ద్వారా చేపడుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మండలాల వారిగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లకు ఇంటింటి సర్వే, ఓటరు జాబితా సవరణపై, యాప్ వినియోగంపై, ఫామ్ 6,7,8 నిర్వహణ పట్ల తగిన శిక్షణ అందించాలని, సంబంధిత రిజిష్టర్లను పక్కాగా నిర్వహించేలా చూడాలని, ఎ.ఆర్.ఓ లు, ఎ.ఇ.ఆర్.ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని సూచించారు. ఇంటింటి సర్వేకు ఇప్పుడు మంచి అవకాశం, వెసులుబాటు ఉందని, సర్వేలో కుటుంబాల వివరాలు, అడ్రస్సులు సరిగా పరిశీలించాలని, ఫోటోలు, అడ్రసులను, తప్పులున్న చోట సరిచేయాలని తెలిపారు. దెబ్బతిన్న పోలింగ్ కేంద్రాల స్థానంలో కొత్త పోలింగ్ కేంద్రాలకు చర్యలు



తీసుకోవాలని సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలను పాటించాలని, కుటుంబ సభ్యుల నుండి మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించేలా రాజకీయ పార్టీలకు లేఖలు వ్రాయాలని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాలను వారికి ఇవ్వాలని తెలిపారు. అలాగే మార్కుడు ఎలక్టోరల్ జాబితాను, దివ్యాంగులు, ఓల్డ్ ఏజ్ ఓటర్ల పరిశీలన జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. క్రమం తప్పకుండా ఇవిఎం గోదాములను, రిజిష్టర్ల నిర్వహణను తనిఖీ చేయాలని తెలియచేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించాలని, ఓటర్ల వివరాలను పరిశీలించాలని, మార్పులు చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేస్తూ తేదీ. 01-01-2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరిని ముందస్తుగానే గుర్తించి ఓటరు నమోదు చేపట్టాలని తెలిపారు. అనంతరం భువనగిరి పట్టణంలోని మాస్కుంట 52 నెంబర్ పోలింగ్ కేంద్రాన్ని, రాయగిరి 49, 50 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పరిశీలించారు.



## తమను విధుల్లోకి తీసుకోండి

### డీజీపీని కలిసిన డిస్మిస్డ్ హోంగార్డులు

లక్డికపూల్ : సెప్టెంబర్18 ( వాయిస్ టుడే ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని , తొలిగించబడిన హోంగార్డులు ప్రభుత్వాన్ని కోరారు. వివిధ కారణాలతో రాష్ట్రవ్యాప్తంగా మూడు వందల మంది హోంగార్డులను సర్వీస్ నుండి తొలిగించారని వారు తెలిపారు. తమను విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఆర్డర్ ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లక్డికపూల్ లోని డీజీపీ కార్యాలయంలో తమ గోడును చెప్పుకునేందుకు పలువురు మాజీ హోంగార్డులు వచ్చారు. పోలీస్ కానిస్టేబుల్ లతో సమానంగా ఈవెంట్ లలో మెరిట్ సాధించి , ఈ ఉద్యోగాలు పొందమని వారు అన్నారు. డ్యూటీలకు సరిగ్గా రావడం లేదనే కారణంతో తమను డిస్మిస్ చేశారని ... గత 10 ఏళ్ల బిఆర్ఎస్ హయాంలో తమ గోడు చెప్పుకొనేందుకు వెళ్తే , ఎమ్మెల్యేలు కూడా కలిసిన పాపాన పోలేదని వారు విమర్శించారు. గతంలో తమ హోంగార్డు ఆత్మహత్య చేసుకుని మరణించిన సమయంలో పరామర్శించేందుకు వచ్చిన అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమను విధుల్లోకి తీసుకుంటామని హామీని ఇచ్చినట్లు తెలిపారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు తమకు ఉద్యోగాలు కల్పించి , తమ కుటుంబాలను ఆదుకోవాలని వేడుకున్నారు. డిస్మిస్డ్ హోంగార్డులు బేబీ రాణి , స్వప్న , భారతి , యునన్ష , ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## వెంకటగిరిలో పోటా పోటీగా లడ్డు వేలం పాట

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే) యూసఫ్ గూడా డివిజన్ వెంకటగిరి డెవలప్మెంట్ & యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా గణనాధుని లడ్డు వేలం పాట కార్యక్రమం జరిగింది ఈ యొక్క లడ్డు వేలం పాటలో స్థానిక వెంకటగిరి నివాసి (బిజెపి సీనియర్ నాయకులు & వినాయక కమిటీ సభ్యులు) శ్రీ. చిన్న రామయ్య గారి రాజేందర్ గుప్తా లడ్డును ఒక లక్ష ఒక వెయ్యి 116 రూపాయలు (101116) లకు పోటా పోటీగా , ఉత్కంఠ భరితంగా జరిగిన వేలంపాటలో లడ్డును కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు పులి రామ్, బరిగెల జ్ఞానేశ్వర్, లక్ష్మణ్ రెడ్డి బడుగు సతీష్, పొన్నాల శ్రీనివాస్, నగ్నూర్ సందీప్, కొండ నాగార్జున, కొండా శ్రీనివాస్, హరికిషన్, సర్వేశ్వర్, జగదీశ్వర్, రాజు తదితరులు లడ్డూ వేలంపాటలో పాల్గొన్నారు.

## రాజ్ భాషా కీర్తి పురస్కారాన్ని అందుకున్న బ్యాంక్ ఆఫ్ బరోడా



హైదరాబాద్ : సెప్టెంబర్18 ( వాయిస్ టుడే ) అధికారిక భాష అమలులో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు బ్యాంక్ ఆఫ్ బరోడాకు 2023-24 సంవత్సరానికి భారత ప్రభుత్వ 'రాజభాషా కీర్తి పురస్కార్' పథకం కింద 'ప్రథమ బహుమతి' లభించిందని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేతుల మీదుగా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ దేబదత్తా చంద్ ఈ అవార్డును హిందీ దివాస్-2024 నాల్గవ అఖిల భారతీయ రాజ్‌భాషా సమ్మేళన్‌లో ఈనెల 14 న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో అందుకున్నట్లు చెప్పారు. రెండు 'ప్రథమ బహుమతులు', ఒక 'ద్వితీయ బహుమతి'తో కూడిన జాతీయ బ్యాంకు విభాగంలో బ్యాంక్ ఆఫ్ బరోడా వరుసగా మూడవ సం. రాజభాషా కీర్తి పురస్కారాన్ని అందుకోవడం, ఈ అవార్డు హిందీ, ఇతర భారతీయ భాషలలో సంభాషించే, అదే విధంగా బ్యాంకింగ్ సేవలను పొందడం మరింత సౌకర్యంగా భావించే కస్టమర్ల పట్ల బ్యాంక్ యొక్క ప్రతిస్పందనను ప్రతిబింబిస్తుందన్నారు. బ్యాంక్ తన మొబైల్ బ్యాంకింగ్ యాప్ 'బాబ్ వరల్డ్' ద్వారా హిందీతో పాటు ఇతర భారతీయ భాషలలో బ్యాంకింగ్ సేవలను అందిస్తుందని తెలిపారు. అదనంగా, బ్యాంక్ తన కస్టమర్లకు హిందీ, ఇతర భారతీయ భాషలలో లావాదేవీలకు సంబంధించిన ఎస్ఎంఎస్ సౌకర్యాల లభ్యతను నిర్ధారించిందన్నారు.



## పెద్దమ్మ నగర్‌లో పోటాపోటీగా లడ్డు వేలం పాట

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 18) వాయిస్ టుడే) బోరబండ పెద్దమ్మ నగర్ లో నటరాజ కళ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని .లడ్డు వేలం పాట.. ఒక లక్ష 3000 వేల రూపాయలకు కైవసం చేసుకున్న తన్నీరు ఆంజనేయులు (పెద్దమ్మ నగర్ బస్తి ట్రెజర్) లడ్డువేలం పాట ఉత్కంఠ భారితంగా జరిగిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బస్తీ జనరల్ సెక్రెటరీ వేముల వీరేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు చెన్నారెడ్డి .మల్లేష్.ఎం వేణు. బి వేణు. ఏ వేణు ఇతరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 19 సెప్టెంబరు 2024

# ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు నిధులిస్తారా?

**భారతీయ సంస్కృతికి నిలయమైన శిశు మందిర్ లకు పైసలెందుకు ఇవ్వరు?**

**నిర్వీర్యమవుతున్న ప్రభుత్వ పాఠశాలలను ఎందుకు పట్టించుకోరు?**

**దేశ చరిత్రను వక్రీకరిస్తూ విదేశీ భావజాలాన్ని పెంచిపోషిస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు**

**శిశు మందిర్ లు లేకుంటే సమాజమే నిర్వీర్యమయ్యే ప్రమాదం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్**

**జమ్మికుంటలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాక్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి**



జమ్మికుంట సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులిస్తుండటం శోచనీయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చీపురపుల్లతో సైతం ఏకే 47లు తయారు చేసేంతటి శిక్షణనిస్తూ ఉగ్రవాదాన్ని పోషిస్తూ దేశ భద్రతకు ముప్పుగా పరిణమించిన మదర్సాలకు ప్రభుత్వాలు నిధులివ్వడం ఎంత వరకు సమంజసం? అదే సమయంలో భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతిని పెంపొందిస్తూ విద్యను అభ్యసిస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలకు ప్రభుత్వం నిధులెందుకు ఇవ్వడం లేదు?"అని ప్రశ్నించారు. బుధవారం రోజు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాకును కేంద్ర మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ సరస్వతి శిశుమందిర్ గొప్పతనంతోపాటు శిశు మందిర్ కు, కార్పొరేట్ స్కూళ్లకు మధ్య ఉన్న తేడాను వివరించారు. దీంతోపాటు కార్పొరేట్ యుగంలో, విదేశీ విచ్చలవిడి సంస్కృతి కొనసాగుతున్న ఈరోజుల్లో కూడా అన్నింటినీ అధిగమిస్తూ శిశు మందిర్ నిలబడి ఎదుగుతున్నందుకు అభినందించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, కార్పొరేట్ శక్తులు ఈ దేశ చరిత్రను వక్రీకరిస్తూ విదేశీ భావజాలం, సంస్కృతిని పెంపొందిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఏమన్నారంటే కేంద్ర మంత్రి మాటల్లోనే... తెలంగాణలో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 20 వేలకుపైగా స్కావెంజర్ పోస్టులు ఖాళీగా ఉన్నా పట్టించుకోవడం లేదని బండి సంజయ్ మండిపడ్డారు. మధ్యాహ్న భోజన బాధ్యత కూడా ప్రధానోపాధ్యాయులపైనే పెట్టారు. ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ శాఖకు విద్యా మంత్రి కూడా లేకపోవడం శోచనీయం.

భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతికి అనుగునంగా విద్యను అభ్యసిస్తున్న ఏకైక పాఠశాల సరస్వతి శిశు మందిర్ మాత్రమే. దీంతోపాటు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను, రాష్ట్రాల్లో ఎదురవుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు విద్యార్థులకు బోధిస్తూ సమకాలీన అంశాలపై అవగాహన కల్పిస్తున్న సంస్థ కూడా సరస్వతి శిశు మందిర్ మాత్రమే. శిశు మందిర్ లు లేకపోతే సమాజం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉంది. అట్లాంటి శిశు మందిర్ ల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి సహకారం లేకపోవడం బాధాకరం. అదే ప్రభుత్వం ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు మాత్రం భారీ ఎత్తున నిధులిస్తుండటం శోచనీయం. చీపురపుల్లతో ఏకే 47లు తయారు చేసేంతటి శిక్షణనిస్తూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న మదర్సాలకు నిధులివ్వడం ఎంత వరకు సమంజసం.

నేను శిశు మందిర్ విద్యార్థినని గర్వంగా చెప్పుకోగలుగుతున్నా. నాతోపాటు మా అన్నయ్యలు, అక్క కూడా శిశు మందిర్ లోనే చదువుకున్నరు. 1 కోటి 30 లక్షల రూపాయలతో వ్యయంతో ఈరోజు గర్ల్స్ హాస్టల్ భవనం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. పూర్తి స్థాయిలో రెసిడెన్షియల్ స్కూల్ గా మారడంవల్ల దూర ప్రాంతాల నుండి కూడా ఇక్కడికి వచ్చి ఈ హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారు. కోరుట్ల, జగిత్యాల, సిరిసిల్లసహా ఉమ్మడి జిల్లాతోపాటు పొరుగు జిల్లాల నుండి ఇక్కడికి చదువుకుంటున్నారు. యోగా, శాఖ, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వ్యవసాయాన్ని కూడా నేర్పించడం ఈ స్కూల్ ప్రత్యేకత. 1973లో ఇక్కడ సరస్వతి శిశు మందిర్ ప్రారంభమైంది. పదేళ్ల తరువాత 1983లో విద్యారణ్య ఆవాస కేంద్రాన్ని 41 మంది విద్యార్థులతో ఏర్పాటు చేసుకున్నరు.. ఆనాడు 4, 5, 6 తరగతులే ప్రారంభించుకున్నం. ప్రస్తుతం ఈ అవాస కేంద్రంలో 360 మంది బాలురు, 150 మంది బాలికలతో కలిసి మొత్తం 510 మంది విద్యార్థులకుపైగా చదువుకోవడం సంతోషంగా ఉంది.

1981లో అప్పటి జిల్లా కలెక్టర్ శర్మగారు ఈ కేంద్రం కోసం 20 ఎకరాల స్థలాన్ని మంజూరు చేశారు. నాటి ప్రభుత్వ ధర చెల్లించి ఈ స్థలాన్ని కొనుగోలు చేశారు.

ఇక్కడ చదువుకున్న వాళ్లలో ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, టీచర్లు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, రాజకీయ నాయకులయ్యారు. విదేశాల్లో సొంతంగా కంపెనీలు ఏర్పాటు చేసుకుని ఎంతో మందికి ఉద్యోగాలు కల్పిస్తూ స్థిరపడ్డ వాళ్లు కూడా ఉన్నారు. సంతోషకరమైన విషయమేందంటే... శిశు మందిర్ లో చదువుకున్న వాళ్లు ఏ రంగంలో ఉన్నా సరే...జాతీయవాద భావజాలంతో పనిచేస్తుండటం చాలా సంతోషంగా ఉంది అన్నారు.



## ప్రభుత్వం వెదురు బొంగుల వాడకాన్ని ప్రోత్సహించాలి

**తాసిల్దార్‌కు వినతి**

**ఘనంగా వెదురు బొంగుల దినోత్సవం**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 18: ప్రపంచ వెదురు దినోత్సవన్ని పురస్కరించు కొని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో వెదురు బొంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వరకు మేధర్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ పుష్పలతకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలని మేదర్లను ఎస్టీ జాబితా లో చేర్చాలని అన్నారు.మేదరి బంధు పథకం అమలు చేయాలని వెదురు రేటు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.మేదరులకు 5 ఎకరాల భూమి కేటాయించాలని ప్రభుత్వ కార్యాలయంలో వెదురు ఉత్పత్తులు వాడకాన్ని ప్రోత్సహించాలని,మండల మేదరి సంఘం భవనానికి ఐదు గుంటల స్థలాన్ని కేటాయించాలని,50 సంవత్సరాల నిండిన వారికి పెన్షన్లు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుల్ల బాలయ్య, గౌరవాధ్యక్షులు గుల్ల రాజయ్య, ఉపాధ్యక్షులు రఘు నాయకులు మహేష్ ,నరేష్, దేవయ్య, గంగరాము, శ్రీనివాస్, బుచ్చయ్య, భీమయ్య, మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొని రాజన్నకు ప్రీతి ప్రాత్రమైన కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆది దంపతులకు కళ్యాణమండపం లో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు. అనంతరం ఆలయ ఈఓ వినోద్ రెడ్డి శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఏఈఓ బి.శ్రీనివాస్, జి.రమేష్ బాబు ,పర్యవేక్షకులు తిరుపతి రావు ఉన్నారు.

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి**

ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అది శ్రీనివాస్ కు జన్మదిన హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ లేఖ రాశారు.. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

**ఆలయ ఉద్యోగుల సంఘం ఘనసన్మానం**

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసుకు జన్మ దిన సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ఏ ఈ ఓ లు బి.శ్రీనివాస్, జి .రమేష్ బాబు లు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు.



## అంగన్వాడి కేంద్రంలో ఎనిమియ నిర్ధారణ పరీక్షలు

**అంగన్వాడి కేంద్రాలను సద్వినిగం చేసుకోవాలి**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 18: గర్భిణులు, బాలింతలు, పిల్లలు మంచి పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అన్నారు. అంగన్వాడి కేంద్రాలను బాలింతలు గర్భిణీలు సద్వినిగం చేసుకోవాలని సూచించారు. ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాన్ని బోయినపల్లి మండలం మానువాడ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు వారి పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రంలో దొరికే ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని,ప్రతినెల పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్త శాతం తక్కువ ఉన్నవారు మందులు, పండ్లు, డ్రైఫ్రూట్ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, కార్యదర్శి మౌనిక, అంగన్వాడీ టీచర్లు కవిత,ప్రమీల, ఆశ వర్కర్లు గంగమ్మ,అరుణ ,బాలింతలు గర్భవతులు చిన్నారులు ఉన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ సెప్టెంబర్ 18(వాయిస్ టుడే)భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని, సేవ పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ఈ న్ గార్డెన్లో చేపట్టిన రక్త శిబిరాన్ని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ప్రధాని మోదీ 74 వ జన్మదినం సందర్భంగా 74 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వారందరిని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో యువ మోర్చా ప్రబారి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర నాయకులు క్రాంతి , శశి కుమార్ , శ్రీరాముల శ్రీకాంత్, సంపత్ , సాయి , అనిల్ , నికేష్ , కుమార్ , పొన్నాల రాము , మహేష్ , సాయి కృష్ణ , అరుణ్ , శివారెడ్డి , శివశంకర్ , రమేష్ , సతీష్ , వినయ్ , సమరసింహారెడ్డి , కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఎనిమియ నిర్ధారణ పరీక్షలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 18: పోషణ్ మాసం లో భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి 3 కేంద్రంలో ఎనీమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఏఎన్ఎం ఉషారాణి గర్భిణీలకు, బాలింతలకు, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు అంగన్వాడి కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రంలో దొరికే ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని,ప్రతినెల పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్త శాతం తక్కువ ఉన్న వారు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త కన్నం లత ఉన్నారు.



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి



బోయినపల్లి సెప్టెంబర్ 18: శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా వేములవాడ లోని ఆయన నివాసం లో మాజీ డిసిఎంఏస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి ,సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ లు ఆది శ్రీనివాస్ ను కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏమి రెడ్డి సురేందర్ రెడ్డి, పోలే కొమురయ్యలు ఉన్నారు.

## జై హనుమాన్ యూత్ ఆద్వర్యంలో గణేష్ ఉత్సవాలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బీసీ కాలనీ యాదగిరిగుట్ట వద్ద ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిరోజు పూజలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు విశేషంగా పాల్గొని గణపతిని దర్శించి తరిస్తున్నారు. ప్రత్యేక పూజలు పాల్గొంటున్నారు. సాయంత్రం ఇలా భజన కార్యక్రమంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంటుంది. కార్యక్రమంలో యూత్ సభ్యులు జానయ్య, ఇస్తారి, శ్యామ్ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మారుతి ప్రకాష్



చిగురుమామిడి (వాయిస్ టుడే): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే, ఐజేయు) సంఘానికి అనుబంధ కమిటీ అయిన జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన మారుతి ప్రకాష్ నియామకం అయ్యారు. హైదరాబాదులోని టియుడబ్ల్యూ జె ఐజెయు రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు కె. విరహత్ అలీ మారుతి ప్రకాష్ పేరును ప్రతిపాదించగా, కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. తన నియామకానికి సహకరించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ కు ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులు ప్రకాష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాహుల్ గాంధీ మీద ఈగ వాలిన చూస్తూ ఊరుకోం

## రాహుల్ గాంధీని తీవ్రవాదిగా చిత్రీకరించడం హేయనీయం

## బిజెపి నాయకులు గాడ్సే విధానాలను అలంబిస్తున్నారు

## హుజురాబాద్ లో కూడా కేసు పెట్టండి

## టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



హుజూరాబాద్ సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై ఈగ వాలిన ఊరుకోమని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. బిజెపి పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ ని తీవ్రవాదిగా చిత్రీకరిస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. హుజూరాబాద్ లో కూడా రాహుల్ గాంధీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేసులు పెట్టాలని నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ కు సూచించారు. గాంధీ కుటుంబంలో పుట్టిన వ్యక్తి రాహుల్ గాంధీ,నెహ్రూ వేసిన బాటలో నేడు దేశం అభివృద్ధిలో ముందుకు పోతుందని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా మంచి ఆదరణ వచ్చింది అని బీజేపీకి అక్కసు. ఉందన్నారు. తీవ్రవాద చేతుల్లో కుటుంబాన్ని కోల్పోయిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రధాని ఏందుకు స్పందించడం లేదు.గాడ్సే విధానాన్ని మోడీ పాటిస్తున్నారని అన్నారు. బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. రాహుల్ గాంధీ మీద ఈగ వాలిన ఊరుకునేది లేదు.మతాన్ని అడ్డుపెట్టుకొని మోడీ ప్రధాని అయ్యారని అన్నారు. యావత్ భారతదేశం ఇప్పుడు రాహుల్ గాంధీ వైపు చూస్తుందని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ దేశం లో అధికారంలోకి వస్తుందన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపికి 100 సీట్లు కూడా రావని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, మండల అధ్యక్షురాలు లంక దాసరి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి - పల్లెపొంగు రాజశేఖర్ (శ్రీ భవాని జనరిక్ మెడికల్ అధినేత)

### చదువుతో పాటు క్రీడలు కూడా ప్రాధాన్యం తహశీల్దార్ – సునిత ఎల్జిబెత్

ముదిగొండ మండలం సెప్టెంబర్ 18 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బాణాపురం గ్రామంలో జరుగుతున్నటువంటి మండల స్థాయి క్రీడా పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు కావలసిన జర్సీలను మండల తహశీల్దార్ సునిత మరియు ఆ గ్రామ పూర్వ విద్యార్థి అయినటువంటి పల్లెపొంగు రాజశేఖర్ తన జీవిత గురువు అయిన గ్రామ పెద్దలు డాక్టర్ పల్లెపొంగు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా తన కర్తవ్యం గా భావించి సేవా బావ దృక్పథంతో విద్యార్థులకు జర్సీలను అందించడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముదిగొండ మండల తహసిల్దార్ సునిత ఎల్జిబెత్.. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ప్రాధాన్యమని భవిష్యత్తులో మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడలలో పాల్గొని మంచి నైపుణ్యాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ఉపదేశించడమైనది. ఇదే పాఠశాలలో చదివి మళ్ళీ అదే పాఠశాల విద్యార్దులకు సేవా దృక్పథంతో జెర్సీలను అందజేసిన రాజశేఖర్ ని అభినందించి మండలంలోని ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి సేవా దృక్పథంతో ప్రభుత్వ పాఠశాలలకి అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు ఇన్చార్జి హెడ్ మాస్టర్ వజీర్ పాషా, ధన్ రాజ్,వెంకటేశ్వర్లు,కవిత, పరశురామ్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ కిషన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరట్ల పద్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం



వాయిస్ టుడే సెప్టెంబర్ 18 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో ఎస్సీ కాలనీలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం జరిగింది ఈ నిమజ్జన కార్యక్రమంలో ఎస్సీ కాలనీ యువత గ్రామ ప్రజలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామంలో యువత మాట్లాడుతూ 11రోజుల పాటు భక్తీ శ్రద్ధలతో పూజించామని చాలా మంది భక్తులు నామ సంకీర్తనలు భజనలతో గణపతి చిన్న పెద్ద తేడా లేకూండా గంగమ్మ చెంతుకు చేర్చి నిమజ్జనం చేయడం జరిగింది.

## గోదావరి కరకట్ట పటిష్టతకు కార్యాచరణ: ఎంపీ బలరామ్ నాయక్




భద్రాచలం, సెప్టెంబర్ 18 (వాయిస్ టు డే ) భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. గోదావరి కరకట్ట పటిష్టత కు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆయన బుధవారం భద్రాచలంలో పర్యటించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భద్రాచలంలోని పలు సమస్యలపై అధికారులతో మాట్లాడారు. భద్రాచలం రామాలయ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు ఎంపీ చెప్పారు. భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను పటిష్ట పరిచేందుకు నిధులు విడుదల అయినట్లు ఆయన పేర్కొన్నారు. భద్రాచలం స్మశాన వాటిక అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం విచ్చేసినప్పుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎంపీ.బలరామ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భోగాల శ్రీనివాస రెడ్డి, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ నాయకులు తాంద్ర నరసింహారావు, బలుసు నాగ సతీష్, దొడ్డిపట్ల కోటేష్, రాస మల్ల రాము, పిలక వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.



## యాదాద్రి నృసింహుడు హుండీ ఆదాయం 2కోట్ల 98లక్షలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ప్రతినిధి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ హుండీ ఆదాయం 2,98,48,233/- బుధవారం ఉదయం నుండి హుండీ లెక్కింపు ప్రక్రియ కొండ క్రింద సత్యనారాయణ వ్రత మండపం ఆవరణలో సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఈఓ భాస్కరరావు ప్రారంభించారు.రెండు కోట్ల తొంబై ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల ముప్పై మూడు నగదు కానుకల రూపంలో వచ్చిన ధనాన్ని దేవస్థాన దానగరంలో బద్రపరిచమని ఆలయ ఈఓ భాస్కరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి ,ఈఓ భాస్కరరావు,,సిబ్బంది,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## కరీంనగర్ జిల్లా కోర్టును సందర్శించిన పట్టభద్రుల MLC అల్ఫోర్స్ డా. వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్ సెప్టెంబర్ 18(వాయిస్ టుడే)న్యాయవాద వృత్తి చాలా విలువైనదని ప్రముఖమైనదని కరీంనగర్ నిజామాబాద్ – ఆదిలాబాద్ – మెదక్ పట్టభద్రుల నియోజక వర్గ MLC అభ్యర్థి అల్ఫోర్స్ డా?వి. నరేందర్ రెడ్డి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టును సందర్శించి న్యాయవాదులను కలిసి వారి అభ్యర్థిత్వాన్ని బలపర్చాలని మరియు మొదటి ప్రాధాన్యత ఓటు తనకే వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావేత్తనైన తనకు రాబోయే యం.యల్.సి ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని మరియు అత్యధిక మెజారిటితో గెలిపించాలని న్యాయవాదులను అభర్థించారు. తను యం.యల్.సి గా గెలిచినట్లైతే ప్రస్తుతం ఉన్న వ్యక్తిగత భీమా 2,00,000/- నుండి 10,00,000/- వరకు పెంచే ప్రయత్నం చేస్తానని, న్యాయవాదులకు వారి కార్యకలాపాలను కొనసాగించడానికై మరియు వివిధ కార్యక్రమాలను చేపట్టడానికై ప్రత్యేక భవనాన్ని నిర్మిస్తానని, మహిళా న్యాయవాదులకు ప్రత్యేక భవనాన్ని నిర్మిస్తామని ముఖ్యంగా నూతనంగా వృత్తిలో అడుగుపెట్టిన వారికి ప్రభుత్వం వారి నుండి నెలకు రూ.5,000/- లు స్టైఫండ్ రూంపంలో ఇచ్చేటట్లుగా ఒత్తిడి తెస్తానని హామి ఇచ్చారు. న్యాయవాదులకు సమస్యలు ఉన్నట్లైతే వారి సమస్యలను వినిపించడానికై గళం విప్పడానికై తాను ఎల్లప్పుడు ముందుంటానని ప్రకటించారు. విద్యారంగ అభివృద్ధికి కృషి చేసినట్లుగానే న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో అనేక సంచలన విజయాలను నమోదు చేస్తూ ఐకాన్ గా నిలుస్తున్న నరేందర్ రెడ్డి వారందరు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి, కార్యదర్శి భీమాసాహెబ్, వంశీ, పలువురు న్యాయవాదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్ నిర్మాణం కోసం సుందరగిరిలో భూమి పూజ

### ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి

చిగురుమామిడి (వాయిస్ టుడే): ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ లను ప్రభుత్వం నిర్మిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో 5లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ కు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ నిరంజన్ కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 9గ్రామాలకు ఒక్కో గ్రామానికి 5లక్షల రూపాయలను ఓపెన్ జిమ్ ల నిర్మాణానికి మంజూరు చేసినట్లు వివరించారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే గ్రామాల అభివృద్ధికి అనేక నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఓపెన్ జిమ్ లను మంజూరు చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులుధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మంజుల, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మాజీ ఎంపీటీసీలు మెడబోయిన తిరుపతి, కాశబోయిన నరసయ్య, స్పోర్ట్స్ కమిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెన్న రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, మడక కృష్ణ, కొడముంజ మహేందర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోయిని వేణు, జీల సంపత్, నాంపల్లి సదానందం, ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లపల్లి సత్యం, గందే రాజయ్య, తులాల కనకయ్య, కక్కర్ల వెంకటేశం, తులాయిల సుధాకర్, ఎనగందుల శివకుమార్, ఐలయ్య, నాంపల్లి ఎల్లయ్య, గందే రాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలో వైభవంగా శ్రీ సువర్చల హనుమద్ కళ్యాణం

జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే) ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం అయిన పూర్వాభాద్ర నక్షత్రం కావడంతో ఉదయం 9.00 గంటల నుండి ఆలయ మండపం లో ఆలయ అర్చకులు వేద పండితులు ఆధ్వర్యములో "శ్రీ సువర్చుల హనుమద్ కళ్యాణం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరోక్షంగా పాల్గొనదలచిన భక్తులు కరూర్ వైశ్య బ్యాకు అక్కౌంట్ నంబరు. 1429155000034115 %×ఖీూజ% కోడ్ %ఖఎదీూ%0001429 లో నగదు జమ చేసి వివరాలు 9491000677 కు తెలియజేసిన వారి పేరున శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం రోజున "శ్రీ సువర్చుల హనుమద్ కళ్యాణం" జరుపుతామని దేవస్థానం ఈవో ఆకుల కొండలలో తెలిపారు.



# అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉన్నది

## పాయం సత్యనారాయణ



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 18: దుమ్ముగూడెం మండలం బుధవారం నాడు పెద్ద నల్లబెల్లి గ్రామంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ అధ్యక్షులను జరిగిన సమావేశంలో గోడ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ 2005 సంవత్సరం అటవీ హక్కుల చట్టం ప్రకారంగా అర్హులైన అందరికీ 2005లోపులోపు పోడు నరికిన వారికి పోడుభూమి సాగులో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాల్సిందేనని సంబంధితఫారెస్ట్ అధికారులను కోరడమైనది. భూమిలేని పేద ఆదివాసీలను గుర్తించి వారికి పోడు భూమి కేటాయించాలి పెండింగ్లో ఉన్న పోడు భూములను తక్షణమే అర్హులైన ఆదివాసీలకు పంపిణీ చేసి పట్టాలివ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

గతంలో ప్లాంటేషన్లో ప్రైవేట్ వాచర్గా పనిచేసిన ఒక వ్యక్తి ప్రభుత్వము ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కి (సిఏ ) కాంపోజిషన్ ఏరియా కింద భూమి కేటాయిస్తే ఆ భూమిలో గత మూడు సంవత్సరాల క్రితం నాటిన మొక్కలను అమాయక ఆదివాసీలను పోడు పేరుతో ఉసిగొలిపి నూతన అటవీహక్కుల చట్టాల ప్రకారం అమాయక ఆదివాసీలపై కేసులు నమోదయ్యే విధంగా ఆదివాసీలను పక్కన దారి పట్టిస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అతని బారి నుండి ఆదివాసులను కాపాడని కోరారు అడవులను కాపాడడంలో ఆదివాసులు ముఖ్య పాత్ర పోషించాల్సి బాధ్యత అందరిపై ఉందని అటవీ హక్కుల చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత అందరికీ ఉందని ఈ సందర్భంగా కోరారు ఈ యొక్క సమావేశంలో మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి కిస్ట్ శ్రీనివాసరావు వాల్మీకి మాన్సింగ్ గోండు కిషోర్ కుమార్ బుదురాం గోకుల్ గోండు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 19 సెప్టెంబరు 2024

# నిత్యవసర ధరల నియంత్రణకు కమిటీ కార్యాచరణ సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రశాంతి

## సీజన్ల వారి డిమాండు ఆధారంగా పంటలు వేసే విధానంలో క్రమబద్ధీకరణ




రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): నిత్యవసర ధరల నియంత్రణకు అధికార యంత్రాంగం చేపట్టే చర్యలపై అధికారులు కార్యాచరణ సిద్దం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.బుధవారం కలక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ధరల పర్యవేక్షణ, స్థిరీకరణ మరియు నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఏ ఏ సీజన్లలో ఏ కూరగాయలు పండిస్తున్నారు, ఎంత వరకు ఉత్పత్తి వొస్తోంది అనే వివరాలు నెల వారీగా గణాంకాలను ఖచ్చితంగా సేకరించి అధ్యయనం చేయాలని ఆదేశించారు. ప్రతీ నెల వారీగా నిత్యావసర వస్తువుల డిమాండు, దిగుబడి, వినిమయం ఆధారంగా మార్కెట్ లో అందుబాటులో ఉన్న కూరగాయలు , ఇతర నిత్యావసర సరుకుల ధరల పై దృష్టి పెట్టాలని, నివేదిక అందచేయాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మార్కెట్ లో ప్రీమియం, మీడియం, సాధారణ కేటగిరి లను అనుసరించి కూరగాయలు అందుబాటులో ఉంటాయని, వాటిని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రతీ వారం కమిటి సమావేశం నిర్వహించే క్రమంలో దళారుల ప్రమేయాన్ని నియంత్రించడం పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అందులో భాగంగా మూడు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆమేరకు నియంత్రణ పద్ధతులు అమలు చేయాలని అన్నారు. రైతుకు అయ్యే ఉత్పాదక వ్యయం – రైతు గిట్టుబాటు ధర, హోల్ సేల్ వ్యాపారం వద్ద లభించే ధర – మార్కెట్ లో ధర లు, బహిరంగ మార్కెట్ లో జరిపే అమ్మకాల ధరలు పై నివేదిక కు అనుగుణంగా ప్రతి నెలా నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. తద్వారా వినియోగదారునికి నిత్యావసర వస్తువుల సహేతుకమైన ధరలకు అందుబాటులోకి తీసుకుని రావడం సాధ్యం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్ద మార్కెట్ ప్రాంతంలో రైతులు ప్రతి రోజూ ఉదయం కూరగాయలు, ఆకు కూరలు అమ్మకాలు జరుతున్నట్లు సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావడం ద్వారా, వారికి ఒక అనువైన చోట వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పించాలని సూచించారు. మార్కెట్ యార్డు లేదా మరొక ప్రాంతంలో వారికి స్థలాన్ని కేటాయించి, అక్కడ వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పించడం పై జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరడం జరిగింది. తూకం, కొలతలు విషయంలో తనిఖీలు నిర్వహించాలని లీగల్ మెట్రాలజి అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఉత్పత్తి తగ్గిందని కూరగాయ ఆకుకూరలు ధరల్లో వత్యాసం లేకుండా నియంత్రణా చర్యలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు సూచించారు. సీజన్ వారీగా పంటలు వేసే విధానంలో క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే ఎక్కడ నుంచి ఎక్కువగా ఏ ఏ కూరగాయలు పంటలు సాగు విస్తీర్ణం ఉందో గుర్తించి, అక్కడ నుంచి కొనుగోలు చెయ్యాల్సి ఉంటుందని, నో లాస్, నో ప్రాఫిట్ విధానంలో వినియోగదారులకు కూరగాయలను అందుబాటులో ఉండేలా చూసు కోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో కె ఎల్ శివ జ్యోతి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి. విజయ భాస్కర్, డిఎంసి ఎస్ టి రాధిక, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ఎస్ మాధవరావు, ఎమ్ సునీల్ వినయ్, బి. సుజాత కుమారి, ఏ.. దుర్గేష్ , ఎల్ అప్పల కొండ, ఎన్వివిఎస్ మూర్తి, శ్యామూల్ రాజ్, కమిటి సభ్యులు జి. అనంత రావు, టీ. తాతబ్బాయి, పి రాంబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు లక్ష్మినారాయణ జవ్వర్, ఉల్లిపాయలు హోల్ సేల్ మార్కెట్ ప్రతినిధి, రైతులు, జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నా ఉపిరి ఉన్నంత వరకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా...

### ఈ గడ్డ ప్రజల రుణం తీర్చుకోలేనిది

### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

### పల్లెకు బర్త్ డే విసేష్ చెప్పడానికి పుట్టపర్తిలో పోటెత్తిన జనం



అనంత పురం సెప్టెంబర్ 18 వాయిస్ టుడే: నా ఊపిరి ఉన్నంతవరకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ గడ్డ ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. మాజీ మంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం పుట్టపర్తి లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు.

**పుట్టపర్తి రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో...**

పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో వందలాది మంది అభిమానులు తరలి వచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గజమాల భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. తెలుగు యువత ఆధ్వర్యంలో ... పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఎదురుగా తెలుగు యువత నాయకులు అంబులెన్స్ రమేష్ ,గంగాధర్ ,చలపతి, రామగిరి శేఖర్, జనార్దన, కొనప్ప, వైవి చౌదరి, కిరణ్ ఆధ్వర్యంలో 60 మంది ప్రభుత్వ విద్యార్థులకు పుస్తకాలు, నోట్ పుస్తకాలు , పెన్నులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

**ఐటీడిపి అధ్యక్షుడు జయప్రకాశ్ ఆధ్వర్యంలో ..**

ఐ టి డి పి నియోజకవర్గ అధ్యక్షుడు జయప్రకాశ్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో మాజీ మంత్రిని సత్కరించారు వారి ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. సామకోటి ఆధ్వర్యంలో మహాగని మొక్క నాటిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. మాజీ మంత్రి జన్మదినం సందర్భంగా డాక్టర్ శంకరనారాయణ మొక్కలు పంపిణీ చేశారు.

కొత్త చెరువులో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి నీరాజనాలు పలికారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు.ఓడి చెరువు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జయచంద్ర, బొడ్డు జయన్న ,తుమ్మల మహబూబ్ బాషా, సాదిక్ ,జౌళి బాబా, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎద్దులనరసింహా రెడ్డి ,శివశంకర్ రెడ్డి,చంద్ర ,వెంకట రంగారెడ్డి ,శ్రీనివాసులు మాజీ మంత్రి కి ప్రత్యేక పూల మాల వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే బుక్క పట్నం మండలం నుంచి మండల కన్వీనర్ మల్లీ రెడ్డి తో పాటు మండల టిడిపి నాయకులు భారీగా తరలివచ్చి మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు, ఆమడగూరు మండలం నుంచి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి తోపాటు టీడీపీ నాయకులు కృష్ణమూర్తి గోపాల్ రెడ్డి రాజారెడ్డి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలనాయక్ ,కుమార్ రెడ్డి తదితరులు పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.మామిల్లకుంట క్రాస్ ఆధ్వర్యంలో ... పుట్టపర్తి మండల టిడిపి నాయకులు మామిళ్ళకుంట క్రాస్ లో మండల కన్వీనర్ విజయ్ కుమార్ తో పాటు టిడిపి మండల నాయకులు కార్యకర్తలు కేకే ఏర్పాటు చేసి మాజీమంత్రి కి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి చెందిన టిడిపి నాయకులు మండల కన్వీనర్ రామాంజనేయులు, సుధాకర్ మహమ్మద్ రఫీ , రత్నప్ప చౌదరి గంగాధర్ నాయుడు సురేష్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వాడియాల భూకబ్జాపై విచారణ చేయండి

### బిస్మిల్లా బీకి న్యాయం చేయండి

### మిడ్జిల్ తహసీల్దార్‌కు ఎమ్మెల్యే ఆదేశాలు జారి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: జడ్చర్ల సెప్టెంబర్ 18: మిడ్జిల్ మండలం వాడియాల గ్రామానికి చెందిన బిస్మిల్లా బీ అనే వృద్ధురాలికి సంబంధించిన భూమిని, ఇంటిని ఇతరులు మాయం చేసారని వచ్చిన ఫిర్యాదుపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మిడ్జిల్ తహసీల్దార్ ను ఆదేశించారు జారీ చేశారు . ఈ ఉదంతం వివరాల్లోకి వెళ్తే, వాడియాల గ్రామానికి చెందిన బిస్మిల్లా బీ కుటుంబీకులకు సర్వే నెంబర్ 92అ లో 11 ఎకరాల 28 గుంటల భూమి ఉంది. బిస్మిల్లా బీకి ముగ్గురు కూతుర్లు ఉండగా ఆమె హైదరాబాద్ కు వలస పోయి గత 30 సంవత్సరాలుగా నగరంలోని ఇళ్లల్లో పని చేసి పొట్టపోసుకుంటోంది. అయితే ఆమె గ్రామంలో లేని సమయంలో కొంత మంది వ్యక్తులు ఆమె చనిపోయిందని అధికారులను నమ్మించి కొంత భూమిని అన్యాక్రాంతం చేసారు. అలాగే గ్రామంలో ఉన్న ఆమె ఇంటిని కూడా మరికొందరు కబ్జా చేసి మొత్తం మీద వాడియాల లో బిస్మిల్లా బీకి చెందిన భూమిని, ఇంటిని కూడా మాయం చేసారు. రెక్కాడితే కానీ డొక్కాడని తమ కుటుంబం నగరానికి వలసపోయి పొట్టపోసుకుంటుంటే గ్రామంలో తమకు మిగిలిన కొద్దిపాటి ఆస్తిని కూడా కబ్జాదారులు స్వాహా చేసారని, తనకున్న ముగ్గురు కుమార్తెలకు ఉన్న ఆధారం అదొక్కటేనని బిస్మిల్లా బీ మీడియా ప్రతినిధుల ఎదుట రోదించింది. ఈ విషయం మీడియా ద్వారా బుధవారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో ఈ వ్యవహారంపై విచారణ చేసి తక్షణం చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి న్యాయం చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు.

జడ్చర్ల నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని, భూఅక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు ఉంటే ఎంతటి వారిపైనైనా చర్యలకు సిఫార్సు చేస్తానని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

**జడ్చర్ల ఆస్పత్రిలో లిఫ్ట్‌ను తక్షణం రిపేర్ చేయండి**

జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలోని లిఫ్ట్ ను తక్షణం మరమ్మత్తులు చేయించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెఓ)ని కోరారు. జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో రోగులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన లిఫ్ట్ గత కొద్ది రోజులుగా పని చేయడం లేదనే విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఈ విషయంగా ఆయన ఆస్పత్రి సూపరింటెండెంట్ ను లిఫ్ట్ విషయంగా ఆస్పత్రిలో రెండు లిఫ్ట్ లు ఉండగా వాటిలో ఒకటి ఇదివరకే చెడిపోగా డయాలసిస్ విభాగంలో ఉన్న మరో లిఫ్ట్ కూడా బుధవారం రెండో లిఫ్ట కూడా మరమ్మత్తులు చేసే ఫిర్యాదు చేసి బాగు చేయాలని కోరినా వారు స్పందించడం లేదని సూపరింటెండెంట్ చెప్పడంతో ఎమ్మెల్యే ఈ విషయాన్ని డిఎంహెఓ కు ఫిర్యాదు చేసారు. లిఫ్ట్ లు లేని కారణంగా రోగులు ఇబ్బందులు పడుతున్నారని, అందుకే చెడిపోయిన లిఫ్ట్ లను వెంటనే బాగు చేయాలని, అలాగే లిఫ్ట్ ల నిర్వహణను నిర్లక్ష్యం చేసిన ఏజెన్సీపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.




# కాలుష్య రహిత సమాజమే లక్ష్యంగా..

### స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకోవడం కోసం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక వై జంక్షన్ నుండి నందంగనిరాజు సెంటర్ వరకు స్వచ్ఛత హి సేవ ర్యాలీని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈ ర్యాలీని ప్రారంభించడం జరిగిందన్నారు. సమాజం పరిశుభ్రంగా ఉంటేనే అభివృద్ధి, ఆరోగ్యం సాధ్యమన్నారు. గ్రామాలు శుభ్రంగా ఉంచేందుకే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపట్టే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు లక్ష్యా లు నూరు శాతం సాధించడానికి సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ప్రజలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి విద్యాశాఖాధికారి వి వెంకట్రాజు, ఉప విద్యాశాఖాధికారి, ఇ.వి.బి. యన్. నారాయణ, సి ఆర్ ఎం టి లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఎస్ కే వి టి ప్రభుత్వ ఉన్నత పాఠ శాల, ఉపాధ్యాయులు, కంటిపూడి రామారావు, నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల చున్నిలాల్ జాజు ఉన్నత పాఠశాలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన రావాలి

### భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

భద్రాచలం, సెప్టెంబర్ 18 ( వాయిస్ టు డే ) విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని భద్రాచలం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక క్రాంతి విద్యాలయంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యం లో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి గా ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం తమ పౌరులకు అనేక చట్టాలను అందించిందని అన్నారు. వీటిపై ప్రతి పౌరుడు కు అవగాహన ఉండాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మేజిస్ట్రేట్ తెలిపారు. విద్యా హక్కు, బాల కార్మిక నిర్మూలన, పోక్సో, బాల్య వివాహాలు, వినియోగదారుల వ్యవస్థ, మాదకద్రవ్యాలు, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం వంటి అనేక విషయాలపై మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు విద్యార్డులకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలలో ఉంటే విద్యార్థులు తమ భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. సదస్సు కి అధ్యక్షత వహించిన క్రాంతి విద్యాలయం చైర్మన్ పానుగంటి సమత మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం ద్వారా చిన్నతనం నుండే చట్టంపై అవగాహన కలుగుతుందన్నారు. భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. చైతన్య, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, న్యాయవాదులు నాగ అంబేద్కర్, పడిసిరి శ్రీనివాసరావు, క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సోమరౌతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కి చెక్ అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



అనంత పురం సెప్టెంబర్ 18 వాయిస్ టుడే: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి కి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన చెక్‌ను ఐ.టి. శాఖ మంత్రి నారా లోకేష్ కుశింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అందజేశారు. బుధవారం విజయవాడ నగరంలోని మంగళగిరిలో సి.కె. కన్వెన్షన్ హాల్ లో కూటమి ఎమ్మెల్యేలు, యం.పి. ల సమావేశం తర్వాత మంత్రి నారా లోకేష్ తో ఎమ్మెల్యే బండారుశ్రావణిశ్రీ కలిసారు. ఈ సందర్భంగా వరద బాధితుల సహాయార్థం చేయుత నందించిన నియోజకవర్గ ప్రజలకు మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు.వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి జన చైతన్య నగర్ కాలనీ వాసులు ఇచ్చిన చెక్ ను మంత్రి లోకేష్ కి అందజేసినందుకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి టీడీపీ నాయకులు, జన చైతన్య కాలనీ వ్యవస్థాపకులు పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ వ్యాప్తంగా సైబర్ నేరాల నివారణకు ప్రతిష్టమైన చర్యలు

**రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు..**

**జిల్లాలో పోలీసులకు నేల పరిశోధనపై అవగాహన**

**గంజాయి రవాణాపై ఫోకస్..**

**యాంటీ టాస్క్ ఫోర్స్ టీమ్లు ఏర్పాటు..**

**మైనర్ బాలికలపై జరుగుతున్న ఆకృత్యాలపై ప్రత్యేక నిఘా..**

**క్రింది స్థాయి సిబ్బంది వెల్ఫేర్‌కు కృషి**



ఏలూరు, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాల నివారణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు పేర్కొన్నారు. ఏలూరు రేంజ్‌లో ఉన్న ఏలూరు జిల్లా పశ్చిమగోదావరి, కృష్ణా, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లా మరియు బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ఎస్పీలతో ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో బుధవారం డిజిపి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పోలీసులు, పౌరులకు మెరుగైన సేవలందించి, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి అన్నారు.ఏలూరు రేంజ్ లో నేరాల అదుపు, శాంతి భద్రతల పై అదేవిధంగా స్థానిక సమస్యలపై అన్ని జిల్లాల అధికారులతో కూలంకషంగా చర్చించారు. కొంతకాలంగా జిల్లాల్లో ఉన్న సవాళ్లపై డిజిపి చర్చించారు. సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి అవసరమైన అన్ని వనరులు లేవు, వాటిలో ముఖ్యంగా వాహనాలు పాతబడ్డాయి త్వరలో వాహనాలు సమకూరుస్తాం అని అన్నారు. చిన్న చిన్న సర్వీస్ మేటర్ ల విషయంలో ఒక ప్లాన్ ప్రకారం వెళ్లి సరి చేసుకుంటాం, సంక్షేమ విషయాలలో సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. క్షేత్రస్థాయిలో బేసిక్ పోలీస్ బాగా చేయాలని కోరుకుంటున్నాం. పోలీస్ సిబ్బందితో పాటు ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలు కూడా బేసిక్ పోలీసింగ్ చేసుకుంటూ ఉండాలి అని ఆదేశించారు.సిబ్బంది కొరతను అధిగమించేందుకు త్వరలో పోలీసులను రిక్రూట్ చేస్తాం, కొంత టైం పడుతుంది అన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, డిజిటల్ విధానం ద్వారా ఎక్కువ లావాదేవీలు చేస్తున్న నేపథ్యంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు,సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొంటూ, సైబర్ నేరాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి. మానవ హక్కులను గౌరవిస్తూ, చట్టాన్ని దుర్వినియోగం చేయకూడదు అని డీజీపీ హితవు పలికారు.ప్రస్తుతం గంజాయి మీద 100 రోజులు ప్రణాళిక రూపొందించాం. గంజాయి మాదకద్రవ్యాల పై ప్రజలకు, చిన్న పిల్లలకు కూడా అవగాహన కల్పించాలి అని అన్నారు. ప్రతి జిల్లాల్లో ఉన్న సవాళ్ళను పోలీసులు సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల పై స్కూళ్లు కాలేజీలు వద్ద విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీసులు నైపుణ్యాలను, పనితీరును మెరుగు పరుచుకోవాలి అని డిజిపి అన్నారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను విజయవాడ మరియు విశాఖపట్నంలోనే ఉన్నాయని, అన్ని జిల్లాలలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

కొత్త చట్టాల పై అన్ని పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇటీవల నూజివీడు రూరల్ మండలం పల్లెరముడి గ్రామంలో ఒక మైనర్ బాలికపై మానవ మృగం చేసిన అఘాయిత్యం నేపథ్యంలో 48 గంటల లో ముద్దాయిని అరెస్టు చేసిన ఘటనకు పోలీస్ అధికారులను అభినందించారు. అదేవిధంగా ఏలూరు రేంజ్ పరిధిలో నూజివీడు పెద్ద చెరువుకు గండిపడిన సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ సహాయంతో వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను రక్షించారని గుర్తు చేశారు. బాధిత మైనర్ బాలిక తల్లిదండ్రులకు లక్ష రూపాయలు చెక్కును డీజీపీ అందజేశారు.

సమావేశానికి ఏలూరు రేంజ్ ఐజీ జి. వి.జి అశోక్ కుమార్,ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్,పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మి,తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహా కిషోర్, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు,కాకినాడ ఎస్పీ విక్రాంత్ పటేల్, బి .ఆర్.అంబేద్కర్ కోనసీమ ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు హాజరయ్యారు.



## మధ్యతరగతి కుటుంబాల నేస్తం 'శుభమస్తు'

### మార్కెటింగ్‌తోనే ఆర్థిక అభివృద్ధి

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: నేటి పోటీ ప్రపంచంలో మధ్యతరగతి కుటుంబాలకు నేస్తం శుభమస్తు గ్రూప్స్ అని శుభమస్తు గ్రూప్స్ అని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జనగాం శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం హనుమకొండ పట్టణంలోని బాలసముద్రంలో గల ఏబివిపి హాల్ లో 'శుభమస్తు గ్రూప్' ఆధ్వర్యంలో సంస్థ అధినేత జనగాం శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 120 మంది అసోసియేట్ సోదర సోదరీమణులతో మెగా మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శుభమస్తు గ్రూప్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అధినేత జనగాం శేఖర్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి లో మొట్టమొదటి 5 స్టార్ హోటల్స్ మరియు జనగామ పట్టణంలో ఫస్ట్ ఇంటిగ్రేటెడ్ గేటెడ్ కమ్యూనిటీ రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ లో అన్ని అనుమతులు పొందినటువంటి ప్రాజెక్టులను మీ ముందుకు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాజెక్టులలో కొనుగోలు చేసిన కస్టమర్ మహాశయులకు అతి తక్కువ సమయంలోనే వారి యొక్క సంపద రెట్టింపు అవుతుందని, అలాగే మార్కెటింగ్ తోనే ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని.. మీరందరూ ఆర్థిక అభివృద్ధి సాధించే అవకాశాలు సంస్థలో పరిపూర్ణంగా ఉన్నాయని తెలియజేశారు. ఈ సమావేశంలో సుభాష్ చంద్రబోస్ టీం సీనియర్ డైరెక్టర్ లింగంపల్లి చిరంజీవి గౌడ్, డైరెక్టర్లు కొత్త శారద, రజినీ, లక్ష్మి, శ్రీ వాణి, వెంకట్, రవీందర్, మహేందర్, షరీఫ్, జాకీర్ హుస్సేన్, పుష్ప, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రిగిరి ప్రదక్షిణ చేసే భక్తులకు సౌకర్యార్థం 2లక్షలచే 33 సిమెంట్ కుర్చీ బల్లలు బహుకరించిన డా.పద్మ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:రోటరీ క్లబ్ ఆఫ్ యాదగిరిగుట్ట ఆధ్వర్యంలో డా. పద్మజా సంతాన సాఫల్య కేంద్రం, హబ్సిగూడ హైదరాబాద్ సౌజన్యంతో యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గిరి ప్రదక్షణ కోండ చుట్టూ ఉన్న దారిలో భక్తుల సౌకర్యార్థం రూ. 2,00,000 విలువ గల 33 సిమెంట్ బెంచీలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో డా. ఏంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్ న్యూ క్లబ్స్ జోన్ నెంబర్ ..(3, 3150) రోటరీ జిల్లా, క్లబ్ అధ్యక్షులు దీకొండ వెంకటేష్, భువనగిరి క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, భువనగిరి క్లబ్ అధ్యక్షులు ఎండి అనిప్ మేమన్, క్లబ్ కార్యదర్శి కైరం కొండ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్



నిర్మల్ జిల్లా వాయిస్ టూ డే ప్రతినిధి సెప్టెంబర్ 18: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జాతండాలోని 3 తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కలెక్టర్ ఇన్చార్జి , DWO CITU ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెన సురేష్ మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమిస్తామని 2024 జులై 19న హైదరాబాదు సచివాలయంలో విద్యావేత్తలు, విశ్రాంతి అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్ కు నష్టమని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని జూలై 21న యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ద్వారా తెలియజేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అంటే కేవలం విద్య మాత్రమే అని భావించడం సరికాదని అన్నారు. ఐసిడిఎస్ అంటే మాతా శిశు మరణాలను, పోషకాహార లోపాన్ని తగ్గించడం, స్కూలు మానివేసే పిల్లల సంఖ్యను తగ్గించడం లక్ష్యమని గుర్తు చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని ప్రైవేటీకరణ చేస్తూ 2020లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గర్భిణీ ,బాలింతలు ,చిన్న పిల్లలు, కౌమార బాలికలకు నష్టం కలిగించే ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి లలిత జిల్లా, ఉపాధ్యక్షులు రజియా, జిల్లా కోశాధికారి శైలజ ,జిల్లా నాయకులు ప్రసాద, రాధా ,సంగు భాయ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## అమృత్ గౌడ్ జ్ఞాపకార్థంగా అన్న ప్రసాదంపంపిణి

మక్తల్ సెప్టెంబర్18 వాయిస్ టుడే ప్రతినిధి: గత నెల 18న తమిళనాడు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మక్తల్ పట్టణానికి చెందిన అమృత్ గౌడ్ జ్ఞాపకార్థంగా బుధవారం నాడు మక్తల్ పట్టణంలో జరిగిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో కింగ్ యూత్ అసోసియేన్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు అంతకుముందు రాఘవేంద్ర కాలనీలోని వారి తల్లిదండ్రులైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కి నరసింహా గౌడ్ మరియు వారి తల్లి మాజీ వార్డ్ సభ్యురాలు పి ధనలక్ష్మిల చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో కింగ్ యూత్ నాయకులు రాహుల్ సాయి కృష్ణ శ్రీకాంత్ గౌడ్ సందీప్ అజయ్ పృథ్వి అజయ్ మహేష్ సంతోష్ టిఆర్ఎస్ నాయకులు చిన్న హనుమంతు శంకర్ జుట్ల శంకర్ సతీష్ గౌడు చెన్నయ్య గౌడ్ కాలనీ మహిళలు బాలకృష్ణమ్మ అపర్ణ గోవిందమ్మఅరుణ మన్నెమ్మ సుజాత తదితరులుపాల్గొన్నారు.



## మందుల షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

భద్రాచలం, సెప్టెంబర్ 18 (వాయిస్ టు డే ): భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని పలు మెడికల్ షాపులలో అధికారులు ఆకస్మిక తనిఖీలు జరిపారు. బూర్గంపాడు, సారపాక, రెడ్డిపాలెం, మోరంపల్లి బంజర్, లక్ష్మీపురం గ్రామాల్లోని మెడికల్ షాపులలో పలు తనిఖీలు జరిపారు. భద్రాద్రి జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సి హెచ్. సంపత్ కుమార్ ఆద్వర్యం లో ఈ తనిఖీలు జరిగాయి. కొన్ని షాపులు నిబంధనలకు విరుద్ధం గా నిర్వహిస్తున్నట్లు సమాచారం ! ఆయా షాప్స్ లో నాణ్యత కొరవడిన మందులు విక్రస్తున్నట్లు తెలిసింది. షాప్స్ నిర్వహణ లో పలు లోపాలను అధికారులు గుర్తించినట్లు తెలిసింది. రిజిస్టర్ల నిర్వహణ, అమ్మకపు, కొనుగోళ్ల బిల్లులు, ప్రిస్క్రిప్షన్ పైన మందుల అమ్మకాలు, ఫార్మసిస్ట్ అందుబాటు లో ఉండటం, నిర్దేశించిన ధరలకే మందుల అమ్మకాలు, నియంత్రిత అమ్మకపు మందులు, రిఫ్రిజిరేటర్ల నిర్వహణ మరియు కాలం చెల్లిన మందుల అమ్మకం మొదలైన అంశాలపై తనిఖీలు నిర్వహించి లోపాలు గుర్తించిన మెడికల్ షాపులకు తాఖీదులు అందించి వారి వివరణ కోరి తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే తనిఖీలు నిరంతరం జరుగుతాయని, ప్రతి మెడికల్ షాపు కూడా డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940 నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించడం జరిగింది.



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కలెక్టర్ జితేష్ వీ పాటిల్

భద్రాచలం, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారితో మర్యాద పూర్వకంగా మెలగాలని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక ఏరియా ఆస్పత్రికిని సందర్శించారు. అన్ని వార్డుల్లో తిరిగి రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఉన్న ఏరియాఆస్పత్రికి మూడు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున రోగులు వస్తుంటారని, వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులంటే దేవుళ్ల తో సమానం అని, రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించకుండా స్నేహపూర్వకంగా, మర్యాదగా మెలగాలని చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బంది కొరత, తదితరలాపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ అడగా, ఇప్పటికే ఇద్దరు గైనకాలజిస్టులు, మత్తు డాక్టర్ ను నియమించామని, మరి కొంతమంది వైద్యులతో పాటు సిబ్బంది కొరత ఉన్నందున దశలవారీగా నియమిస్తామని చెప్పారు. వీటితో పాటు ఇతర అవసరాలు కూడా తన దృష్టిలో ఉన్నాయని, వాటిపై కూడా దృష్టి సారించి త్వరలోనే వాటి ఏర్పాటు కృషి చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు బూర్గంపాడు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి హెల్త్ సెంటర్లో ఉన్న రోగులను పరీక్షించి అందుచున్న వైద్య సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం ప్రభావం వలన డెంగు మలేరియా విష జ్వరాలు ప్రగులుతున్నందున హెల్త్ సెంటర్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, పనిచేస్తున్న సిబ్బంది 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పనితీరు చాలా బాగుందని, ఇదే విధంగా సమయపాలన పాటించి రోగులకు సరైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సమన్వయ అధికారి రవిబాబు, బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకుడు ముక్తేశ్వరరావు పాల్గొన్నారు.

## మేదరి కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి

రాయికల్(వాయిస్ టుడే): ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ మండల మహేంద్ర మేదరి సంఘం రాయికల్ ఆధ్వర్యంలో పట్టణంలోని భరతమాత విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మేదరీ కులాన్ని ఎస్టీ కులాల జాబితా లో చేర్చాలని డిమాండ్ చేస్తు తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాం కు వినతి పత్రం అందజేసారు తర్వాత వి ఎస్ గార్డెన్ లో సమావేశం కాగ ఇట్టి సందర్భంగా పలువురు మాట్లాడుతు ప్రకృతి సిద్ధంగా లభించే వెదురుతో పనిముట్లు తయారు చేస్తు జీవనం కొనసాగించే మా మేదరి కులస్తులు. ఇతర రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీ జాబితాలో ఉన్నప్పటికీ. తెలంగాణలో మాత్రం బి సి ఏ జాబితాలో ఉన్నామని తెలంగాణ ప్రభుత్వం తక్షణ మేదరి. కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి. మేదరి ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇందూరు గంగాధర్ సలహాదారు గైని లచ్చన్న. రాయికల్ మండల అధ్యక్షులు సిలివేరి సురేష్. రాయికల్ పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి లక్ష్మీ నర్సయ్య. ఇందూరి రాజు ఊరెడి గంగాధర్. చిలువేరు చిన్నరాజు. శనిగరపు రాజ . చంద రాజ నర్సయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు కనికరం రాజమణి. జమున లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.






## సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 18 : పటేల్ సైన్యాలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని అణిచివేయడం కోసం విప్లవకారులను చంపి తెలంగాణను రక్తసిక్తం చేసిన క్రూర సందర్భాలను విలినం అని, విమోచన దినోత్సవం అనడం సరైంది కాదని, సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే అని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టి,రాష్ట్ర నాయకులు కే.రాజన్న అన్నారు.

పార్టి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, కుబీర్ మండలం చాత గ్రామంలో బుధవారం రోజున సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో విద్రోహ దినం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టి రాష్ట్ర నాయకులు కే.రాజన్న మాట్లాడుతూ...కమ్యూనిస్టులు హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం నవాబు, ఖాసీం రజ్వీ ల క్రూర హింసాకాండ చర్యలనుండి విముక్తి చేసే అంతిమ దశలో ప్రాణాలపై ఆశలు వదులుకున్న నైజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి తెలంగాణ ప్రాంతంలోని కమ్యూనిస్టులపై ఊచ కోత కొనసాగించారని, కోటానుకోట్ల రాజభరణాలు పొంది యూనియన్ సైన్యం చేత ఎంతోమంది కమ్యూనిస్టులను హత్యలు చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు.సోషలిస్ట్ రాజ్యాంగా తెలంగాణ అవతరిస్తే భారత భూభాగంపై పెట్టుబడిదారీ వర్గానికి ప్రమాదం పొంచి ఉందని భావించిన భారత పాలకులు ఆనాడు కమ్యూనిస్టులను ఊచకోత కోస్తూ దుర్మార్గపు చర్యలను కొనసాగించడం ముమ్మాటికి విద్రోహమేనని వారన్నారు. వెట్టి చాకిరి, దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి,భూక్తి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి ,మతవిద్వేషాలు రెచ్చగొట్టడం కోసం మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నారని, విలీన దినమని, విమోచనని విముక్తి అని, ప్రజాపాలన దినమని, రకరకాల పేర్లతో ఆనాటి పోరాటాన్ని అవహేళన చేస్తూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని ఈ క్రమంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అధ్యయనం చేసి ఆ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్మాణానికి పూనుకోవాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ పోరాటంలో షేక్ బందగి ముగ్దుం మోహినుద్దీన్, షోయబుల్లాఖాన్ లాంటి అనేకమంది ముస్లింలు కూడా రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని ,ఆ పోరాటం దొరతనానికి వ్యతిరేకంగా సాగిన కష్టజీవుల పోరాటంగా చూడాలని వారు కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్. దేవదాస్. సాయి. పెంటవర్ గంగాధర్. భోజన్న. శంకర్. ముత్తుభాయ్. లక్ష్యం భాయ్. తదితరులు పాల్గొన్నారు



## ఉజ్జయినీ జ్యోతిర్లింగ ఆలయాన్ని సందర్శించిన మంత్రి ఉత్తమ్ దంపతులు

రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయన సతీమణి కోదాడ శాసనసభ్యురాలు పద్మావతీ రెడ్డి దంపతులు బుధవారం రోజున మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అత్యంత ప్రాశస్త్యం చెందిన ఉజ్జయినిలోని మహా కాళేశ్వర జ్యోతిర్లింగ ఆలయాన్ని సందర్శించారు. తెలంగాణా రాష్ట్రం రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ మంత్రి ఉత్తమ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భద్రాద్రిలో నేడు ఐద్వా జిల్లా మహాసభ




భద్రాచలం, సెప్టెంబర్ 18 ( వాయిస్ టుడే) సమాజం లో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై నిత్యం పోరాడుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడవ మహాసభ లు గురువారం భద్రాచలం లో జరగనున్నాయి. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐద్వా భద్రాద్రి జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి, భద్రాచలం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి. జ్యోతి, సున్నం గంగ తెలిపారు. మహాసభ ల వేదికకు కొండపల్లి దుర్గాదేవి నగర్ గాను, హాల్ కి పాయం కృష్ణకుమారి ప్రాంగణం గాను నామకరణం చేసినట్లు వారు పేర్కొన్నారు. సుమారు 200 మంది కి పైగా ప్రతినిధులు హాజరుకానున్నట్లు చెప్పారు. మహిళల పై హింస, పని ప్రదేశాల్లో వేధింపులు, అత్యాచారాలు, మహిళల పట్ల వివక్షత, ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాలు గురించి మహాసభ లో చర్చించనున్నామని జ్యోతి పేర్కొన్నారు. ఈ మహాసభలకు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు, బుగ్గవీటి సరళ హాజరుకానున్నారు. నిరు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జరుగుతున్న దాడులపై మహాసభ లో మహిళా సమస్యల పై చర్చించి, పరిష్కారానికి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు ఐద్వా చేపట్టిన కార్యక్రమాలు పై మహాసభ లో నివేదిక ప్రవేశపెడతారు. అనంతరం ఐద్వా జిల్లా నూతన కమిటీనీ ఎన్నుకుంటారు. మహాసభ ప్రారంభానికి ముందు పట్టణం లో ర్యాలీ నిర్వహించనున్నారు.

# కేసులు నమోదు చేయడం సబబు కాదు: మాజీ ఎమ్మెల్యే గండ్ర

**చట్టం అధికార పార్టీకి చుట్టమా?**

**మా కార్యకర్తలపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్**



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసి ఊరంతా ఏకమై ఎంతో సంతోషంగా సోమవారం రాత్రి గణేష్ శోభాయాత్ర నిర్వహిస్తున్న తరుణంలో చోటుచేసుకున్న ఘర్షణలో గాయపడిన వారిపై మరియు కొట్టిన వారిపై కేసులు నమోదు చేసి వారిని మీ ఇద్దరిపై కేసు అయింది కాబట్టి కాంప్రమైజ్ అవండి అంటూ పోలీస్ అధికారులు చేసిన ఉచిత సలహాలు చట్టం, పోలీసు అధికారులపై ప్రజలకు నమ్మకం లేకుండా చేస్తున్నాయని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ న్యాయం చేయాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేయడం చాలా దౌర్భాగ్యం అన్నారు. మొన్నటికి మొన్న మా ఎంపిపి మండల అధ్యక్షుడి పై తప్పుడు కేసులు పెట్టి జైలు పంపించారు అని.. దీనిపై హైకోర్టు ఆశ్రయించడం జరిగిందని తెలిపారు.

**చట్టం అధికార పార్టీకి చుట్టంలా పనిచేస్తుంది..**

కింది స్థాయి అధికారులు తప్పు చేస్తే పై స్థాయి అధికారులు తప్పును సరిచేయాల్సింది పోయి పైస్థాయి నుండి కింది స్థాయి వరకు ఒక్కటే విధంగా పని చేస్తున్నారని గండ్ర విమర్శించారు. అధికారం అనేది ఎవరికి శాశ్వతం కాదు కానీ న్యాయం పక్షాన పని చేయాల్సిన పోలీసులు అన్యాయంగా కేసులు పెట్టడం సరికాదన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్, రాష్ట్ర డీజీపీ ని కోరేది ఒక్కటే.. ఈ సంఘటన పై ఒక్క ప్రత్యేక అధికారిని నియమించి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి తప్పు చేసిన వారిని తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నాని విజ్ఞప్తిచేశారు. ఈ సమాజంలో న్యాయం జరగకపోతే నిరసన తెలిపే అవకాశం ఉందన్నారు. పోలీసులకు వ్యతిరేకంగా ఇప్పటి వరకు మేము అవకాశాన్ని ఉపయోగించుకోలేదు, అయిన అది మంచి పద్దతి కాదు.. అంతదూరం తీసుకురావద్దు అని కోరుతూ మా కార్యకర్తలపై పెట్టిన కేసులను వెంటనే తీసివేయాలని గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి లక్ష్మా రెడ్డి,పోతు రమణా రెడ్డి, కర్ర ఆదిరెడ్డి, అరికెల ప్రసాద్, మాదారం మల్లయ్య, దూలం నాగరాజు, మదాసీ సతీష్, మునుకుంట్ల రవి, కొసరి రాజు వినుకొండ సురేందర్ చారీ, మోరే మహిందర్ తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ యూత్ అసోసియేషన్ భారీ గణేష్ నిమజ్జన ఉత్సవం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: భజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఘనంగా నిర్వహించారు..యాదగిరిగుట్ట పాత గుండ్లపల్లి లో యూత్ సభ్యులు మహిళలు ఒకే డ్రెస్ కోడ్ తో స్టెప్పులు వేస్తూ సందడి చేశారు.. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి దాండియా కోలాటం ఆడుతూ పాడుతూ వినాయక నిమజ్జనం వైభవంగా నిర్వహించారు..



# గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారు

**మోడీ, అమిత్ షా కనుసన్నల్లో గాడ్సే విధానాలను అనుసరిస్తున్న బిజేపి**

**ప్రధానమంత్రి పదవి తీసుకొని గొప్ప కుటుంబం గాంధీ కుటుంబం**

**రాహుల్ గాంధీ ప్రాణానికి అండగా ఉంటాం**

**హనుమకొండలో కాంగ్రెస్ పార్టీ నిరసనలో టిపిసిసి ఛీఫ్ మరియు ఎమ్మెల్యే నాయిని ప్రసంగం**



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, ప్రజాస్వామ్యాన్ని లెక్కచేయకుండా బీజేపీ కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యే లు ప్రధాన మంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా కనుసన్నల్లో గాడ్సే విధానాలను అనుసరిస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీజేపీ నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం హనుమకొండ జిల్లా అంబేద్కర్ సెంటర్ వద్ద హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తీవ్రవాదులలాగా బీజేపీ నేతలు మాట్లాడుతుంటే ప్రధాని, హోం మంత్రి చోద్యం చూస్తున్నారన్నారు. ఈ రోజు రాహుల్ గాంధీ ఆషామాషీ వ్యక్తి కాదని.. దేశ ప్రజలు ఒక ప్రధానమంత్రి కావాలని చూస్తున్న నేతను పట్టుకుని టెర్రరిస్ట్ గా సంభోదిస్తే సహించేది లేదన్నారు. ఆనాడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వాళ్ళ సొంత ప్రయోజనాల కోసం కానీ, పార్టీ ప్రయోజనాల కోసం కానీ మరణించలేదని.. దేశ ప్రయోజనాల దృష్ట్యా, దేశ భద్రత దృష్ట్యా, దేశంలో తీవ్రవాదం రూపు మాపాలనే చర్యలో త్రీవ్రవాదుల చేతులో హత్యకాబడినారని తెలిపారు. ఆనాడు ఈ దేశానికే ఒక సంపన్న కుటుంబంగా ఉండి దేశం కోసం ప్రాణత్యాగలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అన్నారు. అగర్భ శ్రీమంతుడిగా ఉండికూడా దేశ స్వతంత్ర పోరాటంలో దేశంలో ఎవరులేని విధంగా 16ఏళ్ళు దేశంకోసం జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. మోడీగారు ఏ రోజైన దేశంకోసం జైలుకు వెళ్లిన దాఖలాలు ఉన్నాయా, కనీసం నీ ఇంట్లో కుక్క అయిన ప్రాణత్యాగం చేసిందా అని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఇలాంటి నేతలు చరిత్రను మరిపించే చర్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో రాహుల్ కి వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక బీజేపీ పార్టీ చేస్తున్న కుట్రలో భాగమేనని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...**

అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిసి బిడ్డ మన అందరి ఆప్తుడు మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షులుగా రావడం చాలా సంతోషం అన్నారు. 10ఏళ్ళు ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న తీసుకొని గొప్ప కుటుంబం గాంధీ కుటుంబం అని.. గాంధీ కుటుంబం మొత్తం కూడా దేశం కోసం ప్రాణాత్యాగాలు చేసిందని నాయిని తెలిపారు. రాహుల్ గాంధీ అన్నివర్గాల ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకోవాలని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జూడో యాత్ర చేసిన ఏకైక నేత అని పేర్కొన్నారు. బీజేపీ నేతల వివాదాస్ప వాక్యాలపై హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. దేశంకోసం ప్రాణాత్యాగాలు చేసే కుటుంబాన్ని టెర్రరిస్ట్ గా మాట్లాడే నాయకులకు సిగ్గుందా అని మండిపడ్డారు. రాహుల్ గాంధీ కి దేశ ప్రజల్లో వస్తున్న ప్రజాదరణ పట్ల నరేంద్ర మోడీ, అమిత్ షా లు చేస్తున్న కుట్ర అని.. ప్రతి కాంగ్రెస్ సైనికులం రాహుల్ గాంధీ ప్రాణానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మేయర్ గుండు సుధారాణి ,పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్లు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ చెరువుపై నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ని తొలగించి, బఫర్ జోన్ ఎఫ్ టి ఎల్ సరిహద్దులతో చెరువును పునరుద్ధరించాలి

**బిబిబిఆమ్ ఆద్మీ పార్టీ (AAP) జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం**



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 18 : నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన కన్వీనర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ. ధర్మసాగర్ చెరువు పై నిర్మించిన వాకింగ్ ట్రాక్ ను తొలగించి ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లను పరిగణలోకి తీసుకొని చెరువును విస్తరించి సంరక్షించాలి.అనీ దీంతో వేసవికాలంలో భూగర్భ జలాలు పాతాళానికి చేరుతున్నాయి. గాజులపేట్ ప్రాంతంలో నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కోట్లు వెచ్చించి నిర్మించిన వాకింగ్ ట్రాక్ తో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు. ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు నిలయం అయింది.అని రాత్రి వేళలో లైట్లు వెలగడం లేదు. పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. మందుబాబులకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతుంది.అని చెరువు కట్ట ను ఆనుకునే నిర్మాణాలు చేపడుతున్నారు . దీంతో రాబోయే రోజుల్లో ఇబ్బందికర పరిస్థితిలో ఎదురయ్యే అవకాశం ఉంది.అని ధర్మసాగర్ చెరువును వ్యవసాయ సాగు కోసం, భూగర్భ జలాల పెంపును కోసం నిర్మించారు. పట్టణ విస్తరణలో భాగంగా చెరువు నడిబొడ్డు లోకి వచ్చింది. చెరువు పై నిర్లక్ష్యం చేయడంతో ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లాంటివి పట్టించుకోకుండానే అధికారులు అండదండగా ఉండడంతో నిర్మాణాలు జరిగాయి. దీంతోపాటు చెరువును అభివృద్ధి చేస్తామంటూ కోట్ల రూపాయలు ఖర్చు చేసి చెరువు సరిహద్దులను కుచించి ట్రాక్ నిర్మించారు. వాకింగ్ ట్రాక్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాని వాకింగ్ ట్రాక్ ను తొలగించి చెరువుకు పూర్వవైభవం తీసుకురావాలి. హైదరాబాద్ తరహాలో చెరువులను సంరక్షించాలి. చెరువు సహజత్వాన్ని కాపాడాలి. ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లను పరిగణలకు తీసుకొని చెరువును పునరుద్ధరించాలి. చెరువులోకి వచ్చే కాలువలు, అలాగే చెరువు నీటిని బయటకు తీసుకెళ్లే కాలువలను పునరుద్ధరించి చెరువుకు పూర్వ వైభవం తీసుకురావాలి కోరడం జరిగింది కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటాం న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చాత్రా యువ సంఘర్షణ సమితి (సి వై ఎస్ ఎస్ )జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతాలర్ అరవింద నిర్మల్ నియోజక మైనార్టీ సెల్ అధ్యక్షులు సోఫీ మహమ్మద్ ఇలియాస్ మైనాటి సెల్ సెక్రటరీ అర్షద్ మరియు తదితరులు పాల్గొన్నారు.